VISAL AANDHRA Phone 5301

ఉదయం

Regd No. H. 201

విశాలాంధ్ర

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రికి 12 పైసలు, ఆదివారం నంచికి 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 19 సంచిక 229] విజయవాడ 11—11—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

తుపాను బీభత్సంలో 113 మంది దుర్మరణం

కృష్ణా జిల్లాలోని కొల్లేటి కోటలోనే 41 మంది మత్స్యకారుల మృతి

పశ్చిమ గోదావరిలోనే రు. 10 కోట్ల వరిపంట నష్టం

హైద్రాబాద్, నవంబరు 10

నూరురోజులనాడు కోస్తాజిల్లాలలో సంభవించిన పెనుతుపానుమూలంగా ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 113 కు పెరిగింది. కృష్ణాజిల్లాలో 49 మంది, పశ్చిమ గోదావరిలో 22 మంది, తూర్పుగోదావరిలో 37 మంది. విశాఖపట్నంలో ఇరువురు, ఖమ్మంలో ముగ్గురు మరణించారు.

భారీవర్షం, పెనుతుపాన్ మూలంగా మొన్న అర్ధరాత్రి కొల్లేరు సరస్సు నీటి మట్టం అకస్మాత్తుగా పెరగటంతో, కృష్ణాజిల్లా కైకలూరు తాలూకాలోని 'కొల్లేటికోట' నివాసితులు అనేకమంది దుర్మరణంపాలయ్యారు. ఇప్పటికి 41 మంది మృతదేహాలు దొరికాయి. ఇంకా అనేక మంది కనిపించటంలేదు.

కొల్లేటికోట ఘోర ఉదంతం గురించిన అధికార సమాచారం నేడు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డికి అందజేయబడింది. మరణించిన వారిలో అత్యధికులు మత్స్యకారులని తెలుస్తోంది.

తుపాను బీభత్సం ఫలితంగా పశ్చిమ గోదావరిజిల్లాలో నిలువుమీద వున్న వరిపంట నష్టమే రు. 10 కోట్లకు పైగా వుంటుందని జిల్లా కలెక్టర్ నుండి సమాచారం అందిందని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తెలిపారు. వేలాది యిండ్లు పడిపోవటమో, దెబ్బతినటమో జరిగింది.

తుపాను సంభవించి మూడు రోజులైనా రాష్ట్ర రాజధానికి, కోస్తా జిల్లాలకు మధ్య టెలి కమ్యూనికేషన్ సంబంధాలు ఇంకా బాగు పడలేదు. వీటికి త్వరగా నష్టం సంభవించినట్లు చెప్పబడుతున్నది.

టెలి - కమ్యూనికేషన్ సంబంధాలను బాగు చేయడానికి వందలాది టెలిగ్రాఫ్ తీగెలు తెగిపోయాయి. పని చేస్తున్నారు. పూర్తిగా బాగుపడటానికి మరో రెండు రోజులు పట్టుతుందని భావించబడుతున్నది.

కోస్తాజిల్లాలలో తమ కమ్యూనికేషన్ సంబంధాలను అంతరాయం కొనసాగుతున్నదని దక్షిణ మధ్యరైల్వే వర్గాలు తెలిపాయి. ఏలూరు వరకు మాత్రమే తమ సంబంధాలు వున్నాయని చెప్పారు.

తుపాను ఫలితంగా కోస్తాజిల్లాలకు సంభవించిన తీవ్రనష్టం గురించి త్వరలో వివరిస్తానని, పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్ర సహాయం కోరతానని ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి నేడు రిలీఫ్ పని మీద హైద్రాబాద్‌కు చెప్పారు.

కొల్లేటికోట దుర్వార్త తెలియగానే కృష్ణా కలెక్టరు, భారీగా నూరిరెండెంటి కొల్లేరు గ్రామాలకు బయలుదేరి వెళ్ళారు. భీమవరం పట్టణంలో 4 గురు మృతిచెందినట్లు తాజాగా అందిన వార్త తెలుపుతున్నది.

ఏలూరు తాలూకా, కైకలూరు తాలూకాలకు చెందిన కొల్లేటి లంకల ప్రజల కడగండ్ల వార్తలు యింకా అందటంలేదు.

మే నెలలో సంభవించిన భారీ వర్షాలు, గాలులు మూలంగా ఆంధ్రలో సుమారు 2000 మంది దుర్మరణం పాలయ్యారు. తరిగి ఇప్పటికి దుస్థితి దాపురించింది.

విశాఖపట్టణం తీర వద్ద విపరీతంగా వీచిన సముద్ర తరంగాల్లో యిద్దరు విద్యార్థులు కొట్టుకుపోయారు. పుదిపట్టణం వద్ద సముద్రంలో నావ మునిగి యిద్దరు మత్స్యకారులు దురదృష్టవశాత్తు మరణించారు.

కృష్ణాజిల్లా గున్నవల్లిలో యిద్దరు వ్యక్తులు మరణించారు.

తూర్పు గోదావరిజిల్లాలో కురిసిన భారీ వర్షాలకు అమలాపురంలో యిద్దరు పిల్లలు రాజమండ్రిలో 1 పిల్ల. పెద్దాపురంలో ఇద్దరు పిల్లలు, కాకినాడలో యిద్దరు పిల్లలు. మొత్తం 7 గురు మరణించారు. కాకినాడలో చనిపోయినవారి భౌతిక కాయాల తరలింపుకు ఏర్పాటు తీసుకుంటున్నారు.

వరి వగైరా పంటలకు విపరీతంగా నష్టం సంభవించింది. జిల్లాలో పలుచోట్ల చెట్లు పడిపోవటంవల్ల రాకపోకలు స్తంభించిపోయాయి. టెలిఫోన్, ఎలక్ట్రిసిటీ పని చేయకుండాపోయాయి. రాజమండ్రిలో పట్టణ ప్రాంతాల ప్రజలకు కరెంటు సరఫరా అందజేశారు. సాధ్యమైనంత కొందరిలో రాకపోకలు, అంతా సౌకర్యాలు పునరుద్ధరించాలని జిల్లా అధికారులు సమావేశమై నిర్ణయించుకున్నారు.

కాకినాడలో సుమారు 2 వేల కొబ్బరి చెట్లు పడిపోయాయి. జిల్లా కలెక్టరు అందజేసిన సమాచారం ద్వారా పై వార్తలు తెలియవచ్చాయి.

రైళ్ళ రాకపోకలలో అంతరాయం

విజయవాడ-గా లేదా మధ్య రైలు శనివారం సికింద్రాబాద్ రైళ్లు హఠాత్తుగా తెడిపోయినందుకు రైళ్ళను నడపడంలో అనేక గంటలు ఆలస్యమౌతోందనీ, అందుచేత ప్రయాణీకులు ఆందోళనకు గురవుతున్నారనీ రాష్ట్ర రాజధానికి తెలియజేశారు.

మద్రాసు - హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడింది. సికింద్రాబాద్ - భువనేశ్వర్ మీటరుగేజ్‌లో వచ్చే రోజు స్పెషలు ఖరగపూర్ సెక్షన్ మధ్య నేటి ఉదయం ఒక గూడ్సుబండికి చెందిన 20 వాగన్లు పట్టాలు తప్పి పడిపోయాయి.

విజయవాడ - వాల్తేరు సెక్షన్‌లో తుపానుకు నలిపివేయబడిన రైళ్ళ రాకపోకలు

మిగతా 5 వ పేజీలో

ఖమ్మంలో ముగ్గురి మరణం

ఖమ్మం, నవంబరు 8

గత 7 వ. తేదీ రాత్రి వీచిన హోరుగాలి వలితంగా ఖమ్మం పట్టణ బజార్లవెంట నిద్రిస్తున్న ఇద్దరు అభాగ్యులు ఎటూ వెళ్ళడానికి వీలులేక తమ ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి రాత్రంతా పెను వేగంతో వీచిన గాలి ఇంకనుకు ఏనాడూ ఎరుగమని ప్రజలు చెప్పుకుంటున్నారు. గాలితోపాటుగా వర్షం కూడా పడింది.

గతంలో రాబడిన తుపానుకు దెబ్బతిన్న ఇండ్లు కూడా కొన్ని పడిపోయినట్టుగా వార్తలు అందాయి. ప్రజలు అర్ధరాత్రంతా తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. పట్టణంలో అనేక చెట్లు పడిపోయాయి. తెల్లవారేసరికి గాలివాన ఆగిపోయింది. లేకపోయి వుట్లయితే చాలా ప్రమాదాలు సంభవించి వుండేవి.

ఈ గాలివాన ఫలితంగా అనేక వందల యెకరాలలో పంటకు రాబడిన పరిపాలాలు యావత్తూ దెబ్బతిన్నట్టుగా రైతులు చెప్పుకుంటున్నారు. కంది పైరు కూడా చాలా మటుకు దెబ్బతిన్నట్టుగా తెలుస్తున్నది.

ఆస్పత్రిలో దుర్ఘటన

పట్టణంలో విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ లైన్లు యావత్తూ చెడిపోయాయి. ప్రభుత్వ ఆస్పత్రిలో లీకటి మయం అవడం మూలాన పెనుగాలికి రోగులు రాత్రంతా అవస్థలు పడ్డారు. 12 సంవత్సరాల ఒక బాలుడు భయోత్పాతంవల్ల ఆస్పత్రిలో గుండె ఆగి మరణించినట్టుగా చెప్పబడుతున్నది. ఈ బాలుడు ఆరోజునే ఆస్పత్రిలో చేరాడట. ఆ రాత్రి రోగులను ఆదుకోవడం ఎవ్వరికీ సాధ్యం కాలేదు.

రాజమండ్రిలో మరణాలు

రాజమండ్రి, నవంబరు 8

తుపాన్ తాకిడికి యిల్లు కూలిపోయినందున ఈ పట్టణంలో రిటైర్డు టీచరు శ్రీ సూర్యనారాయణ మృతి చెందాడు.

ఒక బరికె దీపపామీద పడిపోయి మరణించింది.

సిండికేట్ కార్యవర్గ బహిష్కరణ

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

నూతన ఆర్థిక విధానం ఆధారంగానే ఐక్యత

శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

హైద్రాబాద్, నవంబరు 10

కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సభ్యులైన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, నవంబర్ 13 వ తేదీన సిండికేటు మరియు జరిపే కార్యవర్గ సమావేశానికి హాజరయినారు.

నవంబర్ 22, 23 తేదీలలో రిక్విజిషనిస్టులు జరిపే ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి తెలియజేశారు. రిక్విజిషన్‌పై సంతకం చేసిన ఆంధ్రప్రదేశ్ ఎ. ఐ. సి. సి. సభ్యులందరు ఢిల్లీ సమావేశానికి హాజరు కాగలరని తానాశిస్తున్నానని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన నవంబరు 1, 2 తేదీలలో జరిగిన సిండికేటు కార్యవర్గ సమావేశానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి హాజరయినారు. శ్రీ రెడ్డి, ప్రధానమంత్రి యింటి వద్ద జరిగిన కార్యవర్గ సమావేశానికి హాజరయిన విషయం వారికుండు విదితమే.

అధికార పక్షానికి చెందిన 35 మంది ఎ.ఐ.సి.సి. సభ్యులు ఢిల్లీ సమావేశానికి హాజరవుతారని అధికారపక్ష ప్రతినిధి తెలియచేశారు.

మరొక రిక్విజిషన్‌పై సంతకం చేసిన తెలంగాణాకు చెందిన 7 గురు సభ్యులలో శ్రీ వి. వి. రావు, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఎ. ఐ. సి. సి. సమావేశానికి తెలియచేశారు.

ఢిల్లీ సమావేశానికి హాజరు కావాలా? వద్దా అనే అంశంపై శ్రీ చెన్నారెడ్డి యింకా నిర్ణయించుకోలేదు. నిర్ణయం తీసుకునేందుకు చాలా సమయం వున్నదనుకుని తాను యింకా నిర్ణయం తీసుకోలేదని శ్రీ చెన్నారెడ్డి తెలియచేశారు.

సిండికేటును గట్టిగా బలపరిచే మాజీ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ వీవీవీ మాత్రం ఢిల్లీ సమావేశానికి 10 నుండి 15 మందికి మించి హాజరు కారని తెలియచేశారు.

కామరాజ్ ఢిల్లీ పయనం

మద్రాసు, నవంబరు 10

రేపు ఉదయం జరిగే సిండికేట్ అనుబంధ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి హాజరయేందుకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేటి సాయంత్రం ఇక్కడ నుండి ఢిల్లీ బయలుదేరారు.

రాజభరణాలరద్దుకు త్వరలో ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, నవంబరు 10

రాజభరణాల రద్దుకు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒక పథకాన్ని రూపొందించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరగటం లేదు గనుక రాజభరణాలను రద్దు చేస్తూ త్వరలో ఒక ఆర్డినెన్సు జారీ చేయవచ్చునని తెలుస్తున్నది.

అనేక ఆర్థిక సంస్కరణలను సత్వరమే అమలు పరచేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్ద దర్శలు తీసుకొన్నది.

బ్యాంకుల జాతీయకరణ దృష్ట్యా నాల్గవ ప్రణాళికకు లభ్యమయ్యే నిధులను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

రాజభరణాల రద్దును గురించి మాజీ మహారాజులు, కేంద్రప్రభుత్వం మధ్య దీర్ఘకాలంగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ విషయంపై చర్చలు జరపవలసిందిగా మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌నికాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కొంతకాలంక్రితం కోరింది. కాని దేశాయ్ ఎలాంటి చొరవ తీసుకోలేదు.

ప్రస్తుతం శ్రీ చవాన్ ఈ విషయాన్ని గురించి మాజీ మహారాజులతో చర్చలు జరుపుతున్నారు.

శ్రీమతి ఇందిర శ్రీచవాన్‌లసమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 10

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ ఉదయం హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకుని 40 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు. ఈ సమావేశం శ్రీ చవాన్ ఇంటిలో జరిగింది.

నవంబరు 14 న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 10

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం నవంబరు 14 వ తేదీ ఉదయం 11 గంటలకు యిక్కడ ప్రారంభమవుతుందని నేటి రాత్రి అధికారయుతంగా ప్రకటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వాంఛించిన ప్రకారం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

సిండికేట్‌కు శ్రీ కె. సి. అబ్రహాం సలాం

న్యూఢిల్లీ, నవంబరు 10

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి కేరళకు చెందిన సభ్యుడు శ్రీ కె. సి. అబ్రహాం హాజరుకాని అధికారయుతంగా తెలియవచ్చింది.

ఐక్యతా తర్మాన విషయమైన దృష్ట్యా కాంగ్రెసుకార్యవర్కింగ్ కమిటీ ఈనెల 13వ తేదీనసమావేశమవటంతోంది వర్కింగ్‌కమిటీ సమావేశానికి హాజరు కాకుండా శ్రీఅబ్రహాం సిండికేటు నాయకులకు దూరంగా వుంటారు. ఆయన తన భవిష్యత్ కార్యక్రమాన్ని యింకా నిర్ణయించుకోవలసి వుంది. కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకోసం మెజారిటి సభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని బలపరుస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వ్యతిరేక శక్తులకు సహకరించేది లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కడిడా కరన్, డిప్యూటీ నాయకుడు డాక్టర్ జార్జి థామసు నేడిక్కడ తెలియజేశారు.

రైలు బండ్లు ఢీకొని 11 మంది మరణం

ఇటార్సీ వద్ద దుర్ఘటన

బొంబాయి, నవంబరు 10

ఇటార్సి ఔటర్ సిగ్నల్‌వద్ద వున్న ప్యాసింజరు రైలును యీరోజు ఉదయం వెనుకనుండి వస్తున్న గూడ్సుట్రైన్ ఢీ కొని 11 మంది ప్రయాణీకులు అక్కడికక్కడే మరణించారు.

మరో యిద్దరు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడినట్లు సెంట్రల్ రైల్వే అధికార ప్రతినిధి తెలియచేశారు.

గాయపడినవారిని ఇటార్సి ఆస్పత్రికి చేర్చినారు.

గూడ్సుట్రైన్ డీజిల్ ఇంజన్ పట్టాలు తప్పింది. 7 రైల్వే వ్యాగన్లు ధ్వంసమయ్యాయి. ఝాన్సీ వెళ్ళుతున్న ప్యాసింజరు రైలుపెట్టెలు మూడు తుక్కు తుక్కు అయ్యాయి.

ప్రమాద వార్త తెలిసినవెంటనే సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వి. వి. యస్. డి. దారిగా బొంబాయి నుండి ప్రమాద స్థలానికి బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీ నుండి రైల్వే శాఖ స్టేట్ మంత్రి. రైల్వే బోర్డు సభ్యులు కూడా ఇటార్సి వెళ్ళారు.

రైలు ప్రమాదంలో ముగ్గురు మృతి

హైదరాబాద్, నవంబరు 9

పార్టీ - వైజయంతి - హైద్రాబాద్ పాసింజర్, బేగంపేట లెవల్ క్రాసింగ్ గేటు వద్ద బ్రిడ్జిపై నడుస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోతా వాన్ మీదికెంచారు.

రోడ్డు ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయటానికి గేటు వేసినా వారు నడుస్తున్నారని రైల్వే అధికారులు తెలియజేశారు.

లాల్‌గూడా డి. యం. ఓ. ప్రమాద స్థలానికి చేరకముందే ఆ వ్యక్తులు అస్పష్టత వల్లనే మరణించారు. ఆ వ్యక్తులు ఎవరైనదీ తెలియబలేదు.

సత్వర సహాయానికి శ్రీ రాజశేఖర్ విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 10

కోస్తా జిల్లాలలో యిటీవల సంభవించిన తుపాన్ వలన తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలలో విశేషంగా నష్టం సంభవించిందని, ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు సహాయం చేయాలని తుపాన్ బీభత్సాన్ని ప్రత్యక్షంగా చూసిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖర్ రెడ్డి నేడొక ప్రకటనలో కోరారు.

శ్రీ రాజశేఖర్ రెడ్డి తమ ప్రకటనలో తాము చేరారు.

రాజమండ్రిలో 8 వ తేదీ మధ్యాహ్నం కాకినాడలో బయలుదేరి 9 వ తేదీ రాత్రి 10 గంటలకు విజయవాడ చేరుకున్నాను.

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో చూసిన నష్టాల వివరాలను యిలా తెలియ

(మిగతా 2 వ పేజీలో)

నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొనే ప్రతినిధులకు సూచనలు

హైద్రాబాద్, నవంబరు 10

పార్లమెంటు ముందు నవంబర్ 17 వ తేదీన జరిగే నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు 13.14 తేదీలలో ఢిల్లీకి జనతా ఎక్స్‌ప్రెస్ ద్వారా బయలుదేరి వెళ్ళుతున్నారని ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి తెలియచేస్తున్నారు.

జిల్లాలనుండి వచ్చే ప్రతినిధులు ఆ రైళ్లలోనే బయలుదేరి 16, లేక 17 వ తేదీ ఉదయానికి తప్పకుండ ఢిల్లీకి చేరుకోవాలి. సేకరించిన సొంత కాలను 13 వ తేదీ లోపల హైద్రాబాద్‌లోని యువజన సమాఖ్య కార్యాలయానికి సరఫరా సమయంలో సేకరించిన సంతకాలను యువజన సమాఖ్య కార్యాలయానికి పంపేందుకు అందరూ అవసరమయిన దర్శాలు తీసుకోవాలి.

చెరియన్ అంత్యక్రియలు

బొంబాయి, నవంబరు 10

వందలాది ప్రజలు శోకతప్తులై దర్శిస్తుండగా డాక్టర్ వర్గీస్ కురియన్ మృతదేహాన్ని సెంట్రల్ బొంబాయిలో సెయింట్ వర్గం క్రిస్టియన్ సెమెట్రీగేటువద్ద సకలలాంఛనాలతో ఖననం చేశారు.

క్రైస్తవ సంప్రదాయ ప్రకారం ఈ ఉదయం 11 గంటల 5 నిమిషాలకు ఆయన మృతదేహాన్ని ఖననం చేశారు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం వాయిదాకై

రాజస్థాన్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

జైపూర్, నవంబరు 10

కాంగ్రెస్‌లోని రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య ఘర్షణాత్మకతకు కాంగ్రెసు ముఖ్యమంత్రులు మరోసారి ప్రయత్నించేందుకు రేపు సమావేశమౌతున్న దృష్ట్యా రేపు జరిగే కార్యవర్గ సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుని ఫోన్ ద్వారా కోరారని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడిక్కడ చెప్పారు.

ఈ సూచనను పరిశీలిస్తానని శ్రీ నిజలింగప్ప హామీ ఇచ్చారని శ్రీ సుఖాడియా చెప్పారు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని తాను ఏర్పాటు చేస్తున్నానని శ్రీనిజలింగప్పకు తెలియచేశానని శ్రీ సుఖాడియా చెప్పారు.

ముఖ్యమంత్రుల సమావేశం

కాంగ్రెసుపార్టీలో ఏర్పడిన సంక్షోభంపై సంప్రతింపులు జరిపేందుకు రేపు ఢిల్లీకి చేరుకోవలసిందిగా కాంగ్రెసు ముఖ్యమంత్రులను రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కోరారు.

కొంతమంది ముఖ్యమంత్రులతో టెలిఫోన్‌లో సంభాషించిన శ్రీ సుఖాడియా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీలో ఐక్యతకు ముఖ్యమంత్రులు మరొక ప్రయత్నం చేస్తారని తెలియచేశారు.

ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ సుఖాడియాను విజ్ఞప్తి చేసిన మైసూరు ముఖ్యమంత్రి రేపు ఢిల్లీ వెళుతున్నారు.

మైసూరు ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే యీ రోజే ఢిల్లీకి బయలుదేరి వెళుతున్నారు. ప్రధాన మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షులమధ్య సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు మైసూరు ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నాలకు శ్రీ హెగ్డే సహాయం చేశారు.



అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభ

అరబ్ దేశాల రక్షణ సమితిలో సూచన

కైరో, నవంబరు 9

అరబ్ రాజ్యాల శిఖరాగ్రసభ జరగాలని కైరోలో జరుగుతున్న 13 అరబ్ దేశాల రక్షణ సమితి సమావేశంలో అత్యధిక దేశాలు కోరాయి.

గత రెండు రోజులుగా అరబ్ దేశాల రక్షణ సమస్యల గురించి వీరు చర్చలు జరిపారు.

ప్రస్తుత స్థితిలో బలీ సమీకరణకు చాలా ప్రాముఖ్యత వుందని రక్షణ సమితి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అలీసాబిక్ అన్నారు.

దౌత్య మార్గాల ద్వారా చేసిన రాజీ ప్రయత్నాలు విఫలం అయిన దృష్ట్యా, అరబ్ దేశాలు సైనికంగా ఒక దానితో మరొకటి సహకరించుకుంటూ, సమన్వయ పద్ధతిలో ముందుకు సాగాలని సత్యాలు అన్నారు.

గత రెండేళ్ళలో అరబ్ దేశాలు సైనికంగా అభివృద్ధి చెందినా యింకా చాలా అభివృద్ధి చెందవలసి వుందని గుర్తించారు.

అమెరికా నూతన పథకానికి ఈజిప్టు తిరస్కృతి

వక్రిమాసియా లో శాంతి పాదనకంటూ అమెరికా చేసిన నూతన ప్రతిపాదనలు, ఇవి నరకటిలాటి కంటే అధ్వాన్నంగా వున్నాయని ఈజిప్టు విదేశాంగ మంత్రి మహ్మద్ రియాద్ అన్నారు.

అరబ్‌లీగ్ సమావేశంలో ఆయన ఈ విషయం తెలిపారు.

అరబ్‌రాజ్యాల మధ్య చీలికలు తేవటం అమెరికా ప్రతిపాదన ప్రధాన లక్ష్యంగా వుందని విమర్శించారు. నూతన ప్రతిపాదనలు ఈజిప్టు నాయకులతో మాట్లాడకాన్నే వక్రీంచేవిగా వున్నాయని తెలిపారు.

అక్రమిత భూభాగాలనుంచి ఇజ్రాయిల్ వైదొలగనిదే దేశాలతో సంధిపంపులకు ఈజిప్టు అంగీకరించజాలదని స్పష్టంచేశారు.

యస్. యస్. పి. జాతీయ కమిటీ సమావేశం

కేంద్ర రాజకీయ పరిణామాలపై పరిశీలనకు

న్యూఢిల్లీ, నవంబరు 10

కేంద్రంలోని రాజకీయ పరిణామాలను పరిశీలించేందుకు సంయుక్త సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ కర్పూరీఠాకూర్ నవంబరు 15, 16 తేదీలలో పార్టీ జాతీయకమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని పార్టీ కార్యాలయం విన్న ప్రకటించింది. యస్. యస్. పి. పార్లమెంటరీ బోర్డుకూడా నవంబరు 16న సమావేశమౌతుంది.

రాజకీయ పరిణామాలతోపాటు, కేరళ, పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనల ప్రభుత్వాల పట్ల యస్. యస్. పి. వైఖరి కూడా సమావేశంలో చర్చిస్తారు యస్. యస్. పి. కేరళ శాఖ చైర్మన్ కార్యదర్శులను, బెంగాల్, పంజాబ్ శాఖలను సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించాడు.

పి. యస్. పి. పార్లమెంటు సభ్యుల సమావేశం

కేంద్రంలోని రాజకీయ పరిణామాలను గురించి చర్చించేందుకు పార్లమెంటులోని ప్రజా సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ యస్. యస్. ద్వివేదీ నవంబరు 14 న పి.యస్.పి. పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

విజయవాడ 25 వ వార్డులో రష్యా విప్లవదినం

విజయవాడ, నవంబరు 10

విజయవాడ పట్టణంలోని పాత 25 వ వార్డులో నవంబరు 7 వ తేదీన 52 వ రష్యా విప్లవ దినోత్సవం ఉత్సాహ పూరితంగా జరిగింది. ఆ వార్డు పార్టీ ఆధ్వర్యాన కార్యదర్శి శ్రీ పోలుకొండ సుబ్బారావు, సామిల్లు వర్కర్ల సంఘ కార్యదర్శి శ్రీ ఆనిరినాయుడు నాయకత్వాన 6 వ తేదీ రాత్రికే వార్డు అంతటా ఎర్రజండాలతో అలంకరణ చేశారు.

7 వ తేదీ ఉదయం వార్డులోని ముఖ్యులయిన 5 కేంద్రాలలో ఎర్ర జెండాల ప్రతిష్ఠాపన చేశారు. జెండాలు ఎత్తిన వారిలో పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొర్లి సాగేశ్వరరావు, శ్రీయుతులు సన్యాసిరావు, అప్పలనాయుడు, నిమ్మలు వున్నారు.

లారీక్రిందపడి బాలిక మృతి

విజయవాడ నవంబరు 8

విజయవాడ సమీపంలో బందరుమార్గంపట్టిన నిన్న రాత్రుమం 5.30 ప్రాంతంలో లారీ క్రింద పడి, 7 సంవత్సరాల బాలిక మరణించింది. ఆ బాలిక తలిదండ్రులతో కలసి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు, లారీ డ్రైవరు స్వయంగా ఈ విషయం రిపోర్టు చేసినట్లు తెలియవచ్చింది.

కాంగ్రెస్‌లో రాజకీయ విభజన

రంగా సమ్మాన సభలో శ్రీకోతా సుబ్బారావు ప్రసంగం

విజయవాడ, నవంబరు 10

కాంగ్రెస్‌లో చీలిక దారిద్రకరంగా అవశ్యకమైన పరిణామమనీ ఇది అనివార్యమనీ ఇదివరెండు విభిన్న దృక్పథాలుగలవర్గాల రాజకీయ విభజన అనీ న్యాయమూర్తి శ్రీ కోతా సుబ్బారావు పేర్కొన్నారు.

పార్లమెంటు సభ్యులు, స్వతంత్రపార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ రంగా 70 వ జన్మదినం, రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న 60 వ జన్మదినం సందర్భంగా విజయవాడలో సన్మానసభ నిర్వహించారు. సన్మానసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ కోతా సుబ్బారావు పైవిధంగా చెప్పారు.

కాంగ్రెసుపార్టీ ఇప్పుడు చీలినా చీలకపోయినా ఎప్పటికైనా చీలిక తప్పదనీ ప్రజాస్వామ్యదేశంలో ఏ ఒక్కపార్టీ చిరకాలం ఎరిపాలన సాగించలేదనీ ఇప్పుడు 'రాజకీయ విభజన' అత్యంతావశ్యకమైన విషయమేననీ ఇది జరిగి తీరుతుందనీ ఆయన అన్నారు. మూడురకాల పాలన పద్ధతులున్నాయని ఆయన అందులో ప్రజాస్వామ్యం, 'సామాజిక' న్యాయం' అనుబంధవిధానాల్లో రెండు దృక్పథాలమధ్య పోషణ జరుగుతుందని ఆయన అన్నారు. ఇలాటి తరుణంలో రంగావంటి నాయకులు అవసరమన్నారు.

శ్రీయుతులు రంగా లద్దన్నల బహుముఖ ప్రజ్ఞను దేశసేవను ఆయన ప్రశంసించారు.

స్థానిక రైస్ మిల్లర్స్ హాలులో జరిగిన సభకు ఆంధ్రజ్యోతి సంపాదకులు రాజ్యసభ సభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కేంద్ర విద్యుత్, నీటిపారుదల శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ముఖ్యఅతిథి చైర్మన్ డాక్టరు పూర్ణచంద్రరావులు కూడా వేదిక నలంకరించారు. అహ్వాన సంఘంతరపున శ్రీ కాయోతీరావు రంగాను, లద్దన్నను సన్మానించారు. రాష్ట్ర స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

హంగేరీ-భారత దేశాల మధ్య శతాబ్దాలుగా విలసిల్లుతున్న సాంస్కృతిక సంబంధాలు

హంగేరియన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షులు పాల్ లోసాంగి ఈ నెల 11 నుండి 16 వ తేదీ వరకూ భారత దేశంలో పర్యటిస్తున్నారు. హంగేరీ 1949 లో కమ్యూనిస్టు రిపబ్లిక్‌గా అవతరించిన తరువాత వివిధ రంగాల్లో త్వరితంగా అభివృద్ధిని సాధిస్తోంది. ఈ దేశ వైశాల్యం 35,918 చ॥ మైళ్లు, జనాభా కోటి రెండు లక్షలు. రాజధాని బుడాపెస్టు. భారత దేశానికి లోసాంగి రాక సందర్భంలో భారత, హంగేరీ దేశాల మధ్య గత మూడు శతాబ్దాలుగా విలసిల్లుతున్న సాంస్కృతిక సంబంధాలను గూర్చి సంగ్రహంగా ప్రచురిస్తున్నాం- సం॥

హంగేరి అధ్యక్షులు
పాల్ లోసాంగి

హంగేరీ, భారత దేశాల మధ్య మూడు వందల సంవత్సరాలనాడు ఏర్పడ్డ సాంస్కృతిక సంబంధాలే ఈ రెండు దేశాల మధ్య సౌహార్ద సంబంధాలు పెంపొందడానికి దోహదం చేశాయి. సంస్కృత భాషలో అపూర్వ కథా గుచ్ఛంగా కొనియాడబడుతున్న 'పంచతంత్రకథ' క్రీ.శ. శతాబ్దంలో హంగేరియన్ భాషలోకి అనువదింపబడింది. అటు తరువాత అపూర్వమైన ఈ కథలు షెక్స్‌పియర్లు హంగేరియన్ భాషలో పునర్ముద్రింపబడ్డాయి.

ప్రసంద ప్రఖ్యాత హంగేరియన్ ప్రాచ్య భాషా వేత్తలయిన ఇందర్‌కో సోమాకొలసీ 1819 ప్రాంతంలో తూర్పు దేశాల్లో పర్యటిస్తూ, భారతదేశం కూడా వచ్చారు. ఆయన ఉత్తర భారతదేశంలోని డార్జిలింగ్ పట్టణంలో నివసిస్తూటిబెటియన్-ఇంగ్లీషుభాషా నిఘంటువును తయారుచేశారు. కొలో సిద్ధాన్తలింగ్ పట్టణంలో చనిపోయారు. నేటికీ ఆయన సమాధి ఆ పట్టణంలోనే వుంది. మరొక హంగేరియన్ శాస్త్రవేత్త అయిన సెయిన్ ఆయురెల్ (1862-1943) భారతదేశంలో పర్యటించి, లాహోర్ (ప్రస్తుతం ఈ నగరం పశ్చిమ పాకిస్తాన్‌లో వుంది) విశ్వవిద్యాలయంలో ఉపన్యాసాలిచ్చారు. ఆనాటి భారత దేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ పాలకులు ఆయురెల్‌స్టైయిన్ 'సర్' అనే బిరుదునిచ్చి సత్కరించారు.

విఖ్యాత హంగేరియన్ కవి ఇర్విన్ డ్యాకెటే (1890-1963) భారతీయ సాహిత్యాన్ని, కళలను కూలంకషంగా పరిశోధించి, ఈ విషయాలపై హంగేరియన్ భాషలో 20 కి పైగా సంపుటాలు ప్రచురించారు.

హంగెరీలో టాగోర్ పర్యటన

విశ్వ విఖ్యాత భారత మహాకవి రవీంద్రనాథ్ టాగోర్ 1926 లో హంగేరీలో పర్యటించి, 'బాలాన్ ఫ్యూకెర్' అనే నగరంలో చికిత్స పొందారు. హంగేరీలో మహాకవి టాగోర్ పర్యటన ఈ ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు గణనీయంగా పెంపొందడానికి దోహదం చేసింది.

హంగేరీ భారత దేశాలు స్వతంత్రదేశాలుగా అవతరించిన తరువాత ఈ ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. 1962లో ఈఉభయదేశాల మధ్య సాంస్కృతిక ఒప్పందం కూడా కుదిరింది.

హంగెరియన్ భాషలో భారతీయ గ్రంథాలు

గత 60 ఏండ్లుగా భారతీయ రచయితల గ్రంథాలు హంగేరియన్ భాషలో విరివిగా ప్రచురింపబడు తున్నాయి. ఆ దేశంలోని ముఖ్య గ్రంథాలయాల్లో భారతీయ రచయితల గ్రంథాలు పాఠకులకు లభ్యమౌతున్నాయి. ఆధునిక అత్యుత్తమ భారతీయ రచయితలైన ముల్క్ రాజ్ ఆనంద్, కివన్‌సింగ్, బిరెన్ దాస్, జగన్నాథ్ సిన్హా మొదలైనవారి గ్రంథాలను, మహాకవి రవీంద్రనాథ్‌టాగూర్ గ్రంథాలను హంగేరియన్ పాఠకులు ఆసక్తితో చదువుతున్నారు.

భారతీయ భాషను కూడా హంగేరియాలో బోధిస్తున్నారు. బుడాపెస్ట్‌లోని ఎట్వోస్ లారాండ్ విశ్వవిద్యాలయంలో భారతీయ భాషలను బోధించే ప్రత్యేక విభాగం వుంది. హంగేరీలో విదేశీ వ్యాపార, సాంస్కృతిక, శాస్త్రరంగాల్లో పనిచేసే పెక్కుమంది నిపుణులు హిందీభాషను అభ్యసిస్తున్నారు.

నిపుణుల మార్పిడి

భారత, హంగేరీ దేశాల మధ్య జరిగిన సాంస్కృతిక ఒప్పందం మేరకు ఈ ఉభయ దేశాల మధ్య వివిధ రంగాలకు చెందిన నిపుణుల మార్పిడి విరివిగా జరుగుతోంది. పారిశ్రామిక, వైద్య, రసాయనిక, ఆర్థిక తత్వశాస్త్రాల్లో నిష్ణాతులైన హంగేరియన్ శాస్త్రజ్ఞులు తరచు భారతదేశంలో పర్యటిస్తూ, వివిధ శాస్త్రీయ అంశాలపై ఉపన్యాసాలు యిస్తూన్నారు. భారతీయ విద్యార్థులు హంగేరీలోను, హంగేరియన్ విద్యార్థులు భారతదేశంలోను ఉన్నతవిద్యనభ్యసిస్తున్నారు. భారతీయ విశ్వవిద్యాలయాచార్యులు ఉపన్యాసాలు యిచ్చే నిమిత్తం హంగేరీలో పర్యటిస్తారు.

హంగేరీ భారతదేశాలలోని ముఖ్య గ్రంథాలయాలు నేడు పరస్పరం సంబంధాలు కలిగి వున్నాయి. ఈ ఉభయ దేశాలలోని ముఖ్య పరిశోధనాలయాలు తమ్మువచరించే డిజైనులను పరస్పరం మార్చిడి చేసుకొంటున్నాయి.

ఈ రెండు దేశాల మధ్య ఏర్పడి వున్న సాంస్కృతిక సంబంధాలు వివిధ కళారంగాలకు విస్తృతంగా వ్యాపిస్తున్నాయి. 1967లో హంగేరియన్ అధునిక చిత్ర కళాఖండాలు ఢిల్లీలో ప్రదర్శింపబడ్డాయి. భారతీయ నాటక కళా చిత్రాలను తెలియపర్చే చిత్రాలు గత సంవత్సరం హంగేరియన్ రాజధాని అయిన బుడాపెస్ట్‌లో ప్రదర్శింపబడ్డాయి.

1965 లో హంగేరియన్ నటులు భారత దేశంలో 15 శ్రేష్ఠాల్లో అద్భుతమైన ప్రదర్శనలు యిచ్చారు. సుప్రసిద్ధ భారతీయ సంగీత కళాకారులు ఏటా హంగేరిలో పర్యటిస్తున్నారు. హంగేరీ, భారత దేశాల రేడియో కేంద్రాలు పరస్పరం సంబంధాలు కలిగి వుండి తరచుగా కార్యక్రమాలను మార్చిడి చేసుకొంటున్నాయి. తరచుగా భారతీయ చలనచిత్రాలు హంగేరీలో ప్రదర్శింపబడుతున్నాయి. అదే విధంగా హంగేరియన్ చలనచిత్రాలను భారతదేశంలోని ఫిలిం క్లబ్బులు ప్రదర్శిస్తున్నాయి. ఈ విధంగా హంగేరీ, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు విలసిల్లుతున్నాయి.

డాక్టర్ మాత్యాస్ త్రైమర్
(ఉప ప్రధాని)

శ్రీమతి లోసాంగి

మొదటి టెస్టులో ఆస్ట్రేలియా ఘనవిజయం

బొంబాయి, నవంబరు 9

ఆస్ట్రేలియా - భారత్ మధ్య జరిగిన మొదటి క్రికెట్ టెస్టు పోటీలో ఆస్ట్రేలియా 8 వికెట్లు తేడాతో భారత్‌పై ఘన విజయాన్ని సాధించింది.

మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల వెనకబడ్డ భారతజట్టు, రెండవ ఇన్నింగ్స్‌లో 137 పరుగులకే అవుటయ్యింది. ఆస్ట్రేలియా జట్టు 2 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసి విజయాన్ని సాధించింది.

భారత ఆటగాళ్ళు రెండవ ఇన్నింగ్స్‌లో ఆడినతీరు అత్యంత ఘోరంగా ఉంది. న్యూజిలాండ్‌పై ఆడిన మ్యాచ్‌లో ఓటమికి యువక ఆటగాళ్ళు కారణం అని భావించిన 'క్రికెట్ పెద్దలు' పాత ఆటగాళ్ళైన దోర్డే, సర్దేశాయిలకు స్థానం కల్పించారు. కాని యిద్దరు నిర్లక్ష్యంగా ఆడటంతో అతి కొద్ది పరుగులకే అవుటయ్యారు. బాట్స్‌మన్‌గా ఎక్కువ పరుగులు చేయవలసిన వీరు ఏమాత్రం తమయోక్క ప్రాముఖ్యతను గుర్తించలేదు.

భారత స్పిన్నర్ పటౌడీ, ఆస్ట్రేలియాలో బాగా ఆడాలంటే 'సీజన్ డే ప్లేయర్స్' కావాలని యిటీవల ప్రకటించారు. 'సీజన్ డే ప్లేయర్స్'ను జట్టులోకి చేర్చినందుకు బహుశా పరితాపం యిదేనేమో.

భారతజట్టు అంతర్జాతీయస్థాయి పొందే వరకు కొంతకాలం విదేశాలతో టెస్టుమేచ్‌లను ఏర్పాటుచేయడం సమంజసం కాదని చాలకాలంనుండి ఓ విమర్శ వుంది. ఇటీవల జరిగిన టెస్ట్‌మ్యాచ్‌లను పరికిస్తే ఇది నిజమే నేమోనపిస్తోంది.

రెండవ టెస్టుకు భారత జట్టు

విశ్వనాథ్‌కు స్థానం

బొంబాయి, నవంబరు 9

కాన్పూర్‌లో జరిగే రెండవ క్రికెట్ టెస్టులో పాల్గొనే భారతజట్టును ఈరోజు సెంట్రల్ సెలక్టర్స్ ప్రకటించారు.

నవాబ్ ఆఫ్ పటౌడీ (కెప్టెన్), అజిత్ వాడెకర్, యస్.యమ్. ఇంజినీర్, ఇ.ఎ.యస్. ప్రసన్న, బిషన్‌సింగ్ బేడీ, యస్. వెంకట్రాఘవన్, ఎ. గందోత్రా, ఐ.డి.సోల్కర్, యస్. గుహ, ఆర్. ఆర్. విశ్వనాథ్, ఆలోక్ విజూమందర్.

12 వ ఆటగాడు: ఆర్. యస్. సూర్తి రిజర్వ్‌స్: అంబర్‌రాయ్, బి. యస్. చంద్రశేఖర్, కె. యస్. ఇంద్రజిత్ సింగ్ కే (వికెట్‌కీపర్)

ఈ జట్టులో నాలుగు ముఖ్యమార్పులు జేశారు. మొదటి టెస్టులో అత్యంతఘోరంగా విఫలులైన దోర్డే, సర్దేశాయి, అబిద్ అలీలను తొలగించారు. రూస్కీహూర్‌ని 12 వ ఆటగాడిగా నియమించారు. యువకులైన గంధోత్రా, సోల్కర్, గుహ, విశ్వనాథ్‌లకు స్థానం కల్పించబడింది.

రిజర్వ్‌లోనున్న గంధోత్రా, సోల్కర్‌లకు స్థానం కల్పించబడింది. న్యూజిలాండ్ - ప్రసిడెంట్ మాచ్‌లో అత్యద్భుతంగా ఆడిన విశ్వనాథ్‌ను ఈ టెస్టులో తీసుకున్నారు. విజయవాడలో జరిగిన ఆంధ్ర - మైసూర్ రన్‌క్రీడ్రోఫీలో ప్రత్యేకమంగా షాట్లాడి 235 పరుగులు చేసిన మనత విశ్వనాథ్‌ను దక్కింది. 1964 వ సంవత్సరం తర్వాత రంజీట్రోఫీ మాచెస్‌లో ప్రత్యేకమంగా పాల్గొంటూ డబుల్ సెంచరీ చేసి, 1964 వ రికార్డును 19 సంవత్సరాల యువకుడైన విశ్వనాథ్ అధిగమించగల్గాడు

కాన్పూర్‌లో జరిగే రెండవ టెస్ట్‌మ్యాచ్ నవంబరు 15 నుండి ప్రారంభమవుతుంది.

శ్రీ రాజశేఖర రెడ్డి

[1 వ పేజీ తరువాయి]

5 జిల్లాలకాలో తుపాన్ వలన సంభవించిన విశేష నష్టాన్ని నేను చూశాను.

దాదాపు అన్ని టెలిఫోన్, ఎలక్ట్రిక్ స్తంభాలు క్రింద పడిపోయి, తీగలు తెగిపోయాయి. రాజమండ్రి మొదలుకొని నేను ప్రయాణం చేసిన మార్గంలోని పట్టణాలు గ్రామాలు పూర్తిగా అంధకార మయంలో వున్నాయి. టెలిఫోన్, టెలిగ్రాఫ్‌లైన్లు కూడా లేవు.

ఈ ప్రాంతాలలో పంటలకు పూర్తిగా నష్టం సంభవించింది. అరటి తోటలలోని చెట్లన్నీ నేలమాలిపోయాయి. కొబ్బరి చెట్లకు కూడ విశేషనష్టం జరిగింది.

కొబ్బరిచెట్టు మువ్వలు విరిగిపోయినందు వలన మూడు సంవత్సరాలవరకు ఆ చెట్టు ఎటువంటి ఫలసాయాన్ని యివ్వలేదని మాకు కొంతమంది తెలియచేశారు. కొన్ని చెట్లు కూకటివేళ్ళతోసహా విరిగి పడిపోయాయి. రెండు వారాలలో కోతకోసేందుకు సిద్ధంగా వున్న వరి పంట పోయింది. ఎక్కువ భాగం ధాన్యం గింజలు రాలిపోయాయి. ప్రస్తుతం పంటచేలు నీటిలో మునిగిపోయి వున్నాయి. కొంత పంట మాత్రమే చేరికి వస్తుంది. చెరుకు కూడ క్రింద పడిపోయింది.

టొబాకోప్లాంట్లతో వేసిన ఇండ్ల పైకప్పులు లేదిపోయాయి. పేదప్రజలు రాటాకులతో వేసుకున్న గుడిసెలు దాగా నష్టపోయాయి. మార్చిమంతటా పడిపోయిన చెట్లు రోడ్లను మూసివేశాయి. స్థానిక కార్మికుల సహాయంతో రోడ్లపై పడి వున్న చెట్లను మోటారిస్టులే తొలగించారు. ప్రభుత్వ సంస్థలు చురుకుగా పనిచేస్తున్నట్లు కనపడ లేదు.

అపార, వాణిజ్య పంటలకు విశేష నష్టం సంభవించింది. సాగువార్లకు సంభవించిన నష్టం అనేక కోట్ల రూపాయల మేరకు వుంటుంది. తుపానుకు గురయిన ప్రాంతాలలోని ప్రజల దుర్భరమైన దయనీయంగా వున్నాయి. పరిస్థితి మెరుగుపరచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగువర్యలు తీసుకోవలసి వున్నది. అని శ్రీ రాజశేఖర రెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

నాకనైన గుడిసెలను తిరిగి నిర్మించుకొనేందుకు తగినంత ఆర్థిక సహాయాన్ని పేద ప్రజలకు ఇవ్వాలి.

ఈ దెబ్బనుండి కోలుకొనేందుకుగాను మరో పంట పండించడానికి సాగుదార్లకు, తునకు కొలు సాగుదార్లకు కూడా తగినంత ఋణ సహాయాన్ని అందజేయాలి. పంట ఋణాల వసూలును వాయిదా వేయాలి.

అంకపారి ప్యాక్టరీలలోనూ పంటదార మిల్లులన్నీ తక్షణం ఎలా ప్రారంభించే టట్లు చేయాలి. అలా జరిగితే చేతికి దక్కిన చెరుకునైనా అమ్మకపడు. దీని వలన సాగుదార్లు తమ పెట్టుబడిలో కనీసం కొంత భాగాన్నైనా పొందడానికి వీలుకలుగుతుంది.

ఈ ప్రాంతాని కంతటికీ మౌలికమైన పునరావాసం ఇవ్వాలి. తర్వాతి ఎత్తిన రుణాల వసూలును వాయిదా వేయాలి.

గాంధీజీపై సావనీర్

సికింద్రాబాద్ ఇస్కాన్ శాఖచే ప్రచురణ

హైదరాబాద్, నవంబరు 10

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం, సికింద్రాబాద్ శాఖవారు "గాంధి"పేరిట ప్రచురించిన సావనీర్‌ను మాజీ శాసనసభ్యుడు శ్రీ రాంగోపాల్‌రెడ్డి ఈ నెల 2 వ తేదీన విడుదల చేశారు.

శ్రీ మార్కండేయ అధ్యక్షతన జరిగిన ఉత్సవంలో సావనీర్‌ను విడుదల చేశారు.

గాంధి స్మారకనిధికమిటీ కార్యదర్శి శ్రీ కోదాటి నారాయణరావు, హైదరాబాదు నగర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర, ఆంధ్ర విశ్వసాహితి అధ్యక్షులు శ్రీ పోతుకూచి సాంబశివరావు, ఇస్కాన్ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి గాంధీజీ గురించి ప్రసంగించారు.

విదేశీ స్థావరాల మూసివేత

లిబియా అధ్యక్షుని డిమాండ్

కైరో, నవంబరు 9

లిబియాలోని విదేశీ స్థావరాలమధ్య సైనికులను వెంటనే ఉపసంహరించి కోవలసిందిగా లిబియా అధ్యక్షుడు కర్నల్ ముమ్మార్ ఎల్.కే.డాఫీ డిమాండ్ చేసినట్లు మధ్య యూరప్ వార్తా సంస్థ నిన్న తెలియచేసింది.

బ్రిటన్ సైనిక స్థావరానికి దగ్గరగా గల టోబ్రూక్‌లో జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ లిబియాలోని విదేశీ సైనిక స్థావరాలన్నిటిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు.

విదేశీ స్థావరాలను మూసివేయించటానికి తగు చర్యలు తీసుకోవటంలో లిబియా ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయదని ఆయన అన్నారు.

ప్రధానికి త్రిపుర కాంగ్రెసు కమిటీ మద్దతు

అగర్తలా, నవంబర్ 10

సిండికేటుకు వ్యతిరేకంగా ప్రధాని జరిపే పోరాటంలో తమ పూర్తి మద్దతు అందజేయడానికి త్రిపుర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయం చేసింది.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది నవంబర్ 22, 23 తేదీలలో ఢిల్లీలో జరిగే ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశానికి తమ పూర్తి మద్దతును తెలియజేశారు.

సోవియట్ కుమారో 3 వేల టన్నుల పుగాకు

గుంటూరు, నవంబరు 11

నవంబరు మొదటి వారంలో యీ యేటిపంట మేలిరకం మధ్యరకం పుగాకు అదనంగా దాదాపు మూడువేల టన్నులు సోవియట్ యూనియన్ కొనుగోలు చేసింది దీనితోకలసి మొత్తం ఆరుకోట్ల రూపాయలకుపైగా విలువగల పదివేల టన్నుల పుగాకు ఆంధ్రదేశంనుంచి సోవియట్‌కు ఎగుమతి అవుతున్నది.

గత మూడేండ్లుగా సోవియట్ కొనుగోలు సాలుకు 4 లేక 5 వేల టన్నులు (విలువ 2 లేక 3 కోట్ల రూపాయలు) మేరకు ఉండేది.

ఈ అదనపు సోవియట్ కొనుగోలు ద్వారా, యీ సంవత్సరపు పంటలో యింత వరకు విడుదల కాకుండా ఉన్న మేలిరకం, మధ్యరకం పుగాకులో అధిక భాగం అమ్మకమయ్యింది. ఈవిధంగా, ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులకు లోనైన పుగాకు వ్యాపారానికి కొంత ఊపిరి సల్పడానికి వీలుకలుగుతుంది.

క్రింటికి ఏడాది, అంతకు ముందు సంవత్సరాల పంటల తాలూకు పాతపుగాకు రెండు, మూడు కోట్ల రూపాయల విలువ మేరకు, యింకా అమ్ముకోగల విషయం పాఠకులకు విదితమే.

బుధవారంనాడు లక్షన్నర మంది ఉపాధ్యాయుల సమ్మె

హైదరాబాద్, నవంబర్ 10

కొఠారి కమిషన్ సిఫార్సులను అమలు పరచాలని కోరుతూ రాష్ట్రంలో లక్షన్నర మంది ఉపాధ్యాయులు బుధవారం (నవంబర్ 12) నాడు ఒక్కరోజు నిరసన సమ్మె చేస్తారు.

జంటనగరాలలో సమ్మెచేసే ఉపాధ్యాయులు ఎల్లుండి మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయం వద్దకు చేరుకుని ప్రదర్శన చేస్తారు. ప్రదర్శనానంతరం సచివాలయం దగ్గరలో వున్న బహిరంగ ప్రదేశంలో పెద్దసభ జరుగుతుంది. సభలో ఉపాధ్యాయ యూనియన్ నాయకులు, ఇతర సోషల్ అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయ ప్రతినిధులైన శాసన మండలి సభ్యులు ప్రసంగిస్తారు.

సచివాలయంవద్ద జరిగే సభలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించటం జరుగుతుందని స్టేట్ టీచర్స్ యూనియన్, తెలంగాణా ఎయిడెడ్ అండ్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ దాశరథి రెడ్డి, శ్రీ కె. వి. అయ్యంగారు తెలియచేశారు.

ఎదర్పన, సభను విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీరామమూర్తి, విజయరామరాజు తదితరుల విజ్ఞప్తి

యునైటెడ్ యాక్షన్ కమిటీ అఫ్ టీచర్స్ తరోనియేషన్సు కన్వీనరు శ్రీ వి. శ్రీరామమూర్తి, కార్యదర్శి సభ్యులు శ్రీయుతులు విజయరామరాజు, చెల్లోలు లక్ష్మణరావు యస్. రామకృష్ణన్న, నేడు విజయవాడలో ఈ క్రింది ప్రకటన చేశారు.

"యునైటెడ్ యాక్షన్ కమిటీ ఎలుగెత్తి విద్యార్థులు ఉపాధ్యాయులు ఉద్యమించి పరిరక్షించుకున్న విద్యారంగాన్ని కాపాడుకోవటానికి ఉద్యమిస్తున్నారు. ఈ ఉద్యమం దేశంలోని ఇతర రాష్ట్రాలలోని ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమైనది. ఈ ఉద్యమం ఉధృతమవుతున్నకొద్దీ ప్రభుత్వం ఉపాధ్యాయులకు కొన్ని బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు.

విద్యార్థులు చేసేందుకు ప్రయత్నిస్తూ దేశంలో వాస్తవమైన అరి ప్రజాస్వామ్య వ్యవస్థను తల క్రిందులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు తమ దరఖాస్తులో వివరించారు.

పార్టీ వ్యవహారాల్లో శ్రీ నిజలింగప్ప జోక్యం చేసుకోవటాన్ని వ్యతిరేకించి ప్రదేశ్ కాంగ్రెసు సంస్థను నిర్వీర్యం గావిస్తారని పార్టీ అంతటా భీతుం దని వారు పేర్కొన్నారు.

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో పారదర్శకం సమీపంలో నిర్మాణాన్ని అధికారులు ఇటీవల కొన్ని బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

అనంతపురం ఎస్.ఎఫ్.కార్యకర్తలకు అరుణకుమార్ విజ్ఞప్తి

అనంతపురం, నవంబరు 10

అనంతపురం జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అరుణకుమార్ ఈ క్రింది విధంగా తెలియ జేస్తున్నారు.

నిరుద్యోగ వ్యతిరేక పోరాటం సందర్భంగా పార్లమెంటుకు జరుగుతున్న విద్యార్థులు, యువకులు, ఈ నెల 13 వ తేదీ నాయుంక్రం 6 గంటలలోపల గుంటకల్ చేరాలి. సేకరించిన సంతకాలు, వసూలుచేసిన విరాళాలు తమ వెంట తీసుకొని రావలయును. ఢిల్లీ రాలేని యువిద్యలనుండి సంతకాలు, విరాళాలు 11 వ తేదీ లోపు అనంతపురం పంపగోర్తాము.

ఢిల్లీలో చలి అమితముగా వుంటుంది కాబట్టి అందరూ కంబళ్లు, స్వెటర్స్ మఫ్లర్స్, కోట్లు ఏవి దొరికితే అవి తెచ్చుకొనవలయును. ఢిల్లీలో ప్రదర్శన 17 వ తేదీన జరుగును. మనం 3 లేక 4 రోజులు ఢిల్లీలో వుండవలసి వస్తుంది. ఆగ్రా, పతేపూర్ సీక్రి, హైదరాబాద్, వీలైన పోట ఇంకా ఒకటి, రెండు ముఖ్య పదేశాలలోదిగి ఒకటిలేక రెండు రోజులాపుండి ఆ ప్రాంతాలను చూడగలం. మొత్తం 10 రోజులు పట్టుంది.

ఉపాధ్యాయులలో సర్వత్రా ఉత్సాహం

విజయవాడ, నవంబరు 10

కోస్తా ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలో నవంబరు 12 సమ్మె పట్ల ఉపాధ్యాయులు ఉత్సాహం ప్రదర్శిస్తున్నారనీ, ఆ రోజు సమ్మె విజయవంతంగా జరగడం ఖాయమనీ రాష్ట్రీయునైటెడ్ యాక్షన్ కమిటీ కన్వీనర్ శ్రీ పి. శ్రీ రామమూర్తి నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఆయన యింకా యీ క్రింది విధంగా తెలిపారు.

రాష్ట్రీయ. ఏ. సి. నాయకులు శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ వి. వి. రాఘవయ్య, శ్రీ యన్. సీతారామాచార్యులు. కృష్ణాజిల్లా యు. ఏ సి. నాయకులు శ్రీ ఉప్పులేటి ప్రసాదరావు. వల్లగుళ్ళ వెంకట సుబ్బారావు శ్రీ కె. కనకరత్నం కృష్ణా జిల్లాలను కంకిపాడు. కూచిపూడి. అవనిగడ్డ బందరు మండవల్లి, గన్నవరం, గుడివాడ. పామర్రు. కైకలూరు కేంద్రములలో ఈ నెల 5, 6, తేదీలలో పర్యటించి. నవంబర్ 12 న ఉపాధ్యాయుల సమ్మెసజయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు. ఈ ప్రాంతాలలో కృష్ణాజిల్లా యు. ఏ. సి. ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల బహిరంగసభకు రెండు రోజులలోను దాదాపు రెండువేల మంది ప్రాథమిక, సెకండరీ ఉపాధ్యాయులు హాజరయ్యారు, సమ్మెను విజయవంతం చేయుటకు ఉత్సాహంగా ముందుకు కదలుతున్నారు. నవంబరు 7 వ తేదీన నందిగామ, కంచికచర్ల, తిరువూరు. మైలవరం. నూజివీడులలో బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. సమ్మె విజయంతంగా అని సర్వత్రా భావించబడుతున్నది.

విశాఖపట్నం జిల్లాలో శ్రీ చేడోలు లక్ష్మణరావు ఆధ్వర్యాన మొదటి దశం 5, 6, తేదీలలో నర్సీపట్నం, కశింకోట, అనకాపల్లి, పాయకారావుపేట, నక్కపల్లి. యలమంచిలిలోను రెండవదశం 5. 6 తేదీలలో శ్రీ వి. కామేశం నాయకత్వాన భీమవరం, తణుకు పువ్వులను, భీమిలి పెందుర్తి, గోపాలపట్నం, రాజావారలలోను మూడవదశం శ్రీ ఎ. వి. సుబ్బారావు నాయకత్వాన కె. కొత్తపాడు, మూలగుం, పోడవరం, రపికవలం. కె. డి. పేట నర్సీపట్నంలలోను, నల్లగదశం శ్రీ డి యన్. సాంబశివరావు నాయకత్వాన కొత్త పల్లి. దర్శపరం. ఎస్. కోట. నెర్లిమర్ల. గంట్యాడ గజపతినగరాలలోను పర్యటించారు. సమ్మెకు రెండువేలమంది ఉపాధ్యాయులు హాజరైన ఈ సభలలో సమ్మె దిగ్విజయం వాతావరణం ఏర్పడింది.

అక్టోబరు 30, 31, నవంబరు 1, 2, 3 తేదీలలో శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఎం. ఎల్. ఏ; శ్రీ ఎ. వి. కృష్ణారెడ్డి, శ్రీ వి. జనార్దనరెడ్డి, శ్రీ కె. వి. నరసింహమూర్తి, శ్రీ పి. నరసింహారెడ్డిగారలు చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరం, చంద్రగిరి, పాకాల. తిరుపతి, కార్వేటినగరం, పుత్తూరు, చిత్తూరు, వలసపేట. పుంగనూరు, మదనపల్లి, వాయల్పాడు పీలేరు, నగరి. విజ్ఞాపురం, సత్యవేడు కేంద్రాలలో బహిరంగ సభలు జరిపి ఉపాధ్యాయులను సమ్మెకు సమీకరించారు. ఈ సభలకు దాదాపు 15 వందల మంది హాజరై, సమ్మెను విజయవంతం చేయటానికి కృతనిశ్చయం పూనారు. నవంబరు 4, 5, 6 తారీఖులలో నెల్లూరు జిల్లాలో శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, ఎం. ఎల్. ఏ; శ్రీయుతులు పైపురుపోత్తం, ఏ. వి. కృష్ణారెడ్డి, కె. సుందరరావాచారి, కళాధి తిరిపాలు, డి. రామిరెడ్డి, అన్. సుందరరావు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట, వెంకటగిరి. గూడూరు, నెల్లూరు, ఆత్మకూరు, కోవూరు, బుచ్చి, అత్మకూరు, ఉదయగిరి, వింజమూరు, కావలి, సింగరాయకొండ, కందుకూరు ప్రాంతాలలో పర్యటించారు. వెయ్యి మందికి పైగా ఉపాధ్యాయులు ఈ ప్రాంతాలలో జరిగిన సభలకు హాజరైనారు, సమ్మెపట్ల పూర్తి మద్దతు ప్రకటించారు.

మొత్తంమీద సర్కారు, రాయలసీమలోని ఎలిమెంటరీ సెకండరీ పాఠశాలలోని ఉపాధ్యాయులలో నవంబర్ 12 సమ్మెపట్ల సమరికోత్సాహం ప్రదర్శితమవుతూంది. ప్రతి జిల్లాలోను ఉపాధ్యాయులలో, సమ్మె తేదీ దగ్గర పడుతున్నకొద్దీ కార్యకర్తలలో సామాన్య ఉపాధ్యాయులలో ఎట్టుదల ఉత్సాహం ద్విగుణీకృత మౌతున్నది. సమ్మెను విజయవంతం చేయటానికి కార్యకర్తలు పని విభజన చేసుకొని సరుగులు పెడుతూ కార్యరంగంలోకి కదిలిపోతున్నారు.

రాయచోటి సమితి సన్నాహాలు

రాయచోటి, నవంబరు 10

పెమినార్ స్కూళ్ళ సాధనకై నవంబరు 12 వ తేదీన జరుపతలపెట్టిన సమ్మెపట్ల రాయచోటి సమితిలోని ఉపాధ్యాయులందరూ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈనెల 4 వ తేదీన రాయచోటిలో జరిగిన సమితిలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త సమావేశంలో 50 మంది ఉపాధ్యాయ కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ మహమ్మదాలీ కన్వీనరుగా కార్యాచరణ సంఘం ఏర్పడింది. నవంబరు శ్రీ పి. వి. శేషాచార్యులు అధ్యక్షతన సహకారం కూడా. శ్రీయుతులు కె. తిమ్మప్పయ్య, ఎస్. బహామ్మద్ ఆలీ. ఎ. సీతారామయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

ఖమ్మం పట్టణంలో

ఖమ్మం పట్టణంలో ఉపాధ్యాయ సంఘ సమావేశం యీ నెల 4 న జరిగింది. శ్రీయుతులు (శ్రీ ఎం. కృష్ణారావుగారి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పట్టా ఉపాధ్యాయ నాయకులు వి. డి. రామమూర్తి, గొప్పతనంగూర్చి మాట్లాడారు.

జాతీయ సమైక్యత ప్రబోధానికి 'శాంతిసేన' ఏర్పాటు

సరిహద్దు గాంధీ సూచన

వార్ధా, నవంబరు 10

అహింస, జాతీయ సమైక్యతను ప్రబోధించే నిమిత్తం ప్రతి గ్రామంలోను, పట్టణంలోను "శాంతి సేన"ను ఏర్పాటు చేయాలని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఈ నెల 6 న యిక్కడనుదాచించారు.

సేవా గ్రామ్‌వద్ద నిర్వహింపబడుతున్న శిక్షణ శిబిరానికి హాజరైన 300 మంది నాగపూర్‌లోని, వివిధ పాఠశాలలకు చెందిన యన్. సి. సి. విద్యార్థినులు నుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా సూచించారు. అధ్యక్ష వినోబాభావే, సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ సమావేశానికి హాజరయ్యారు.

దళిత వర్గాలను ఉన్నత దశకు తీసుకరావటానికి. నామాత్రపు వేతనం నెలలోఒక్క నెలవు దినాన్నైనా వుపయోగించు కొనాలని విద్యార్థినులను దాదాభాయ్ కోరారు. దేశాభివృద్ధికి యువసమువతులు ముందుకు రావాలని అన్నారు.

అంతకు ముందు సర్వసేవాసంఘం వారు ఏర్పాటు చేసిన సమావేశానికి ముగ్గురు నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశం ఒక తీర్మానాన్ని చేసింది. దేశంలోని రాజకీయ పరిస్థితి ముఖ్యంగా ప్రస్తుతం కాంగ్రెసులో తలెత్తిన సంక్షోభాన్ని గురించి ఈ తీర్మానంలో పేర్కొని వుండవచ్చునని విశ్వసనీయవర్గాల ద్వారా తెలస్తున్నది.

శ్రీ నిజలింగప్ప, శ్రీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీల మధ్య రాకీ ప్రముఖులను పూనుకోవలసిందిగా సూచిస్తూ దేశం నలుమూలలనుండి అనేక లేఖలు తనకు అందాయని శ్రీ వినోబాభావే తెలియజేశారు. కాలమే ఈ సమస్యను పరిష్కరించగలదని, త్వరలో పరిస్థితులన్నీ సక్కబడగలవని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు స్వయం ప్రతిపత్తి

యాహ్యాఖాన్ అంగీకారం

న్యూఢిల్లీ, నవంబరు 10

తూర్పుపాకిస్తాన్‌కు కొంత మేరకు స్వయం ప్రతిపత్తి నిచ్చేందుకు సిద్ధంగా వున్నానని అధ్యక్షులు యాహ్యాఖాన్ తెలియచేశారు.

మంగళవారం టెలిఫోన్‌లో జరిగిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఏమేరకు ఈ ప్రతిపత్తి యివ్వటం జరుగుతుందో తెలియజేసేందుకు యాహ్యాఖాన్ నిరాకరించారు.

పాకిస్తాన్‌లో ప్రభుత్వమార్పుకు దారితీసిన పరిస్థితులు ఇప్పుడు మారిపోయాయని జనరల్ యాహ్యాఖాన్ అన్నారు. రాజ్యాంగ బద్ధమైన సమస్యలు యింకా పరిష్కరించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పునరుద్ధరింపబడాలని తాను కోరుకుంటున్నానని యాహ్యాఖాన్ ఎన్నికలు జరిపేందుకు చాలా దగ్గరలు తీసుకోవలసి వున్నదని అన్నారు.

వెంకట కృష్ణంరాజు మృతికి జోహార్లు

అంతర్వేదిపాలెం, నవంబరు 10

తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా అంతర్వేదిపాలెం గ్రామ కమ్యూనిస్టు శాఖ. అక్టోబరు 29 న సమావేశమై తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అల్లూరి వెంకట కృష్ణంరాజు మృతికి విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియ చేశారు. శ్రీ చెల్లుబోయిన గంటాలు సమావేశానికి అధ్యక్షత వహించారు.

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కడలి నారాయణమూర్తి బందరు ఉద్యమ ప్రాముఖ్యతను వివరించారు. ఇళ్ళ స్థలాలు. బందరు భూముల పట్టాలకై కృషి చేయవలసిన అవశ్యకతను వివరించారు.

పిఠుగురాళ్ళ ఆసుపత్రి దుస్థితి

పిఠుగురాళ్ళ, నవంబరు 10

గుంటూరు జిల్లా పిఠుగురాళ్ళ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రంగునీళ్ళతప్ప మందులు యేమీ యివ్వడంలేదనీ, వెంటనే సమితి ఈ విషయం శ్రద్ధవహించి, అవసరమైన మందులు సప్లై చెయ్యాలనీ గ్రామ కమ్యూనిస్టులకు కార్యదర్శి కె యన్. భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

విశాఖలో సాహిత్య సభ

విశాఖపట్నం, నవంబరు 10

విశాఖ రచయితల సంఘం నవంబరు 2వ తేదీన శ్రీ కొడవటిగంటి కుటుంబరావు నవలపై సమావేశమైనట్లు జరిపింది.

సమావేశమునకు ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు శ్రీ వీడిది సుందరేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పుండిపోట ప్రహ్లాదరావు, పి. అంజనీదేవి, యం. రాజేశ్వరరావు, యన్. యస్. ఎకాశరావు, సుమన శ్రీ మున్నగు రచయితలు కొడవటిగంటి రచనం గూర్చి ప్రసంగించారు.

బాపట్ల తాలూకాలో బంజరు సత్యాగ్రహం

బాపట్ల, నవంబరు 10

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకాలో అక్టోబరు 27 వ తేదీనుండి 31 వరకు జరిగిన పాదాక్రాంతుల ఆక్రమణదార్ల సత్యాగ్రహం పెద్ద సంఖ్యలను కలిగించింది. ఈ ఉద్యమం 1954 వ సంవత్సరంలో జరిగిన రొంపేరు బంజరు సత్యాగ్రహాన్ని గుర్తుకు తెచ్చింది.

ఈ సందర్భంగా వాడ రేవు ఏరియాకు చెందిన 5 గ్రామాలనుండి. చీరాల ప్రాంత గ్రామాలు 6, కారంచేడు ప్రాంతానికిచెందిన 7 గ్రామాలనుండి 220 మంది వ్యవసాయ కార్మికులుమరొండపాలెం ప్రాంతానికిచెందిన 8 గ్రామాలనుండి 45 మంది. కనుపర్తిపాలెం నుండి ముగ్గురు. కొత్తపాలెం నుండి 67 మంది, దేవరపాడునుండి ఒకరు. చెరువు ఎల్లినుండి 13 మంది, బాపట్ల టౌనునుండి 60 మంది, బాపట్ల ఉప్పరపాలెం నుండి 25 మంది మొత్తం 451 మంది వ్యవసాయ కార్మికులు అరెస్టయ్యారు.

వీరిలో 46 మందిని బెయిలుపై విడిచిపెట్టారు. 67 మందికి 2 వారాలు శిక్షపడింది. 318 మందికి 3 రోజులు శిక్షవిధించారు. వీరిలో 29 మంది స్త్రీలు వున్నారు.

ఈ బంజరు ఆక్రమణ ఉద్యమం ఒక వైపున కాంగ్రెసువారి ప్రచారాన్ని, మరొక వైపున మార్క్సిస్టుల ప్రచారాన్ని ఎదుర్కొని అత్యంత ఉత్సాహవంతంగా జరిగింది.

అక్టోబరు 27 నుండి 31 వరకు జరిగిన సత్యాగ్రహాల సందర్భంగా జరిగిన దుర్జేగం పులో వెయ్యిమంది వరకు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

తునికిపాడులో 144 సెక్షన్

భూస్వాముల కొమ్ముకానిన సబ్ ఎయిన్‌స్పెక్టర్

తిరువూరు, నవంబరు 10

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా తునికి పాడులో భూస్వాముల ఆధ్వర్యంలోనున్న పేద వ్యవసాయ కార్మికులు గ్రామ సాముదాయక పోరంబోకు (ఎర్రిగడి పోరంబోకు) సుమారు 200 ఎకరాల భూమిని దున్ని సైజు వేశారు.

కాని తిరువూరు పోలీసు సబిన్‌స్పెక్టరు యీ నెల 1 వ తేదీన ప్రకటించి. 144 వ సెక్షన్ విధించి. అక్రమణదారులు పొలంలోనికి వెళ్ళకుండా నిషేధం విధించారు.

ఈ సమస్యపై ప్రభుత్వం తోర్కం చేసుకుని 144 వ సెక్షన్‌ను రద్దుచేయించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

నెల్లూరుజిల్లా పెదారికట్ల రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టరు అక్రమాలు

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట తాలూకాలో సుమారు సంవత్సరం క్రితమే బందరు భూములకు పట్టాలకై దరఖాస్తు పెట్టుకున్న వ్యవసాయ కార్మికులకు పట్టా రిజిస్టరు చేయకుండా ఇటీవలనే గ్రామ కరణం తర్లి పుచ్చగోటి సుబ్బయ్య చేత 5 ఎకరాల బందరు పట్టా రిజిస్టరు దాచుకుని.

ఈ విషయం స్థానికులు, సంబంధిత పెట్టిన వ్యవసాయ కార్మికులందరికీ పట్టాలు యివ్వవలసిందిగా నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ పి. మూలారెడ్డి ఉపయోగ్ చేశారు.

జమ్మలమడక గ్రామీకరణం మోసం

దరిశి తాలూకా జమ్మలమడక మండలానికి సంబంధించి వ్యవసాయ కార్మికులు బందరు భూములకు సంబంధించి పట్టాలకై కరణంవద్దకు వెళ్ళగా వారు ఎర్రగుడి పోరంబోకు ఎకరాలు 2 గా మార్చి గ్రామీకరణం చేసి తీసుకున్నారని తెలిపారు. కరణం ఎంత మంది ఎకరాల భూములు వసూలు యిస్తే అన్నారు. కార్మికులు ఎకరానికి రూ/-లు తీసుకున్నారు.

తన్నాటి తాలూకా పామర్రు నుండి బందరు పట్టాలకై వెళ్ళిన కార్మికులు మోసపోయారు. ఇలాగా తాలూకా కార్యదర్శి సభ్యులు శ్రీ యం. శరభారెడ్డి ఆ గ్రామాలకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని వ్యవసాయ కార్మికులందరూ సమావేశమై, ఆ భూములకు దరఖాస్తులు, ఆధారాలు సంబంధించి ఈ సందర్భంలో గ్రామీకరణం చేసిన మోసం దృష్ట్యా ఆయనపై ఉద్యోగులపై సలహా యిచ్చారు కోరుతూ పై అధికారులకు దరఖాస్తు చేయటం జరిగింది. ఈ విషయం తెలిసికొని కరణం ఆ గ్రామానికి వచ్చి, తాను తీసుకున్న డబ్బు ఎకరానికి వెనక్కి యిచ్చివేశారు.



పోటీలలో బహుమతులు పొందిన 'గిత్త'లు

జంగారెడ్డిగూడెంలో పశు ప్రదర్శన

జంగారెడ్డిగూడెం, నవంబరు 10

పశ్చిమ గోదావరిజిల్లా, జంగారెడ్డిగూడెం గ్రామంలో ఈనెల 2 వ తేదీన పశు ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో 514 జాతుల పశువులు పాల్గొన్నాయి.

బరువు లాగుట, స్వారీ, పాం పోటీలు నిర్వహింప బడ్డాయి.

సాయంత్రం శ్రీ మొగళ్ళపు వీరన్న అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

నెల్లూరు జిల్లాలో వెయ్యి ఎకరాల్లో పంట నష్టం

తిరుపతి, నవంబరు 10

అక్టోబరులో పడిన వర్షాల వలన నెల్లూరు జిల్లాలో దాదాపు వెయ్యి ఎకరాలలో పంట నష్టమైందని ఈనెల 5న తిరుపతిలో పత్రికలవారితో మాట్లాడుతూ రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

చాలా చెరువులు, కాల్వలు, గట్లు తెగిపోయాయని ఆయన అన్నారు. (వి. వి.)

గుంటూరు వార్తలు

సైకిల్ దొంగతనాలు

గుంటూరు, నవంబరు 10

గుంటూరులో సైకిళ్ళ దొంగతనాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. సైకిళ్ళు దొంగిలించుటకు వీలు కాకపోతే సైకిళ్ళకు అమర్చిన విలువైన సామాన్లు దొంగిలిస్తున్నారు.

అక్టోబరు 29 వ తేదీన స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగు సమీపంలో శ్రీ చల్లా శ్రీరాములు (సెప్పుటాప్పుఉద్యోగి) హంటర్ సైకిల్, 31 వ తేదీన నవరంగ్ టాకీసువద్ద షాపు యజమాని శ్రీ పి. వెంకటేశ్వరగుప్తా హంటర్ సైకిల్ పోయాయి.

వారు వెంటనే కొత్తపేట, లాలాపేట పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు.

ఇంత విపరీతంగా సైకిల్ దొంగతనాలు జరుగుతున్నా పోలీసు శాఖవారు ఏంచేస్తున్నారో అర్థం కాదు.

మరో సినీ థియేటర్

గుంటూరు అరండల్‌పేట 1 వ లైనులో శేషమహల్ పైన మరో సినిమా థియేటర్ పూర్తయిన సందర్భంగా అక్టోబరు 31 వ దానికి 'రంగనమహల్' అని నామకరణం చేసి జాంపన్నపాయంగా ప్రారంభోత్సవం చేశారు.

సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అధ్యక్షత వహించారు.

హోటల్ ఏక్సర్స్ డైరెక్టరు శ్రీ జి. కామరాజు స్విచ్ ఆన్ చేయగా శ్రీ వెంగళరెడ్డి థియేటర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం

జిల్లా పౌర సందర్శన శాఖ ఆధ్వర్యాన స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో ఈ నెల 1 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవం జరిగింది.

సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంత నాయుడు అధ్యక్షత వహించారు.

కలెక్టర్ ఇన్‌ఛార్జి శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ సభను ప్రారంభించారు.

అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో శ్రీయుతులు జమ్ములమడుగు మాధవరావు కర్త. డా॥ బొడ్డపల్లి పురుషోత్తం, అమరేంద్ర. బండ్రాల హనుమయ్యశాస్త్రి, నాగళ్ళ గురుప్రసాదరావు, స్ఫూర్తిశ్రీ, ప్రసాదరావు పలువురు తమ స్వీయ కవితలు చదివారు.

మోడరన్ యూత్ సెంటర్ వార్షికోత్సవం

మోడరన్ యూత్ సెంటర్ వార్షికోత్సవం స్థానిక ఎ. డి. హాలులో ఈ నెల 3 న జరిగింది.

సభకు హిందూ కాలేజి అధ్యాపకులు శ్రీ పొన్నెకంటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ పాపారావు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు బావిలాల గోపాలకృష్ణయ్య, మన్నవ గిరిధరరావు మాట్లాడారు.

తక్కువ ఆదాయంగల ఉద్యోగులకు గృహాలు

1970 మార్చివరకు నిర్మాణానికి గడువు ఇవ్వాలని

నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ అభ్యర్థన

నరసాపురం, నవంబరు 10

తక్కువ ఆదాయంగల ఉద్యోగుల గృహ నిర్మాణానికి నరసాపురం మున్సిపాలిటీకి ప్రభుత్వం ఇచ్చిన అప్పు ఇతరత్రా వినియోగించబడినందున - వడ్డీతోసహా చెల్లించమని ప్రభుత్వం కోరింది. కాన 1970 మార్చివరకు గడువు యిస్తే గృహాలు నిర్మాణం చేయగలమని కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరింది.

నర్సాపురం పట్టణంలో ఉద్యోగుల గృహ నిర్మాణానికి గడువు ఇవ్వాలని నర్సాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అక్టోబరు 30వ తేదీన చైర్మన్ శ్రీ చెదురుమల్లి లక్ష్మణరావు అధ్యక్షతను జరిగింది.

1964 వ సంవత్సరంలో తక్కువ ఆదాయంగల ఉద్యోగుల గృహ నిర్మాణానికి రు. 17,300/- ప్రభుత్వం అప్పు ఇచ్చింది. ఇంత వరకు గృహనిర్మాణం ప్రారంభించలేదు సుమారు రు. 4 వేలు వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా గవర్నమెంటు ఉత్తర్వు వచ్చింది.

ఆ సొమ్ము ప్రస్తుతం మున్సిపల్ నిధులలో లేనట్లు, మరొక అత్యవసర అప్పుకై వినియోగించినట్లు తెలుస్తున్నది.

1970 మార్చి వరకు వాయిదా ఇస్తే స్థలం పేరరించి గృహనిర్మాణం చేస్తామని తీర్మానం చేశారు.

మరొక వాయిదా కోరకుండా త్వరగా గృహనిర్మాణానికి పూనుకోవాలని సభ్యులు చైర్మన్‌ను కోరారు.

చోరీలు

నర్సాపురం పట్టణంలో రుద్రజాలాహిత్యం జాతరనిర్వహిస్తున్నది.

పేరాలాంబం గ్రామానికిచెందిన గంగరు కొల్లుకిరణ్ అత్యధిక సొమ్ము రు. 800 లు పోగొట్టుకొన్నాడు.

పెరి సొసైటి బట్టల డిపోలో రెండు చీరెలు దొంగిలించబడ్డాయి. నేరస్తుల్ని డిపో హేమేజరు పట్టుకొని పోలీసులకి అప్పగించారు.

హైదరాబాదునుంచే 7 గురు ప్రయాణీకులు రుండి దొంగలు మొత్తం రు 131.00 లు తస్కరించి ఆర్. టి. సి. డిపోనుండి పారిపోయారు.

4. ఇండియా సిల్కు హౌసునుండి వంపబడిన చెక్కును తస్కరించి, దానిని మార్చుకొని మొత్తం రు. 2200/ లు. ఆంధ్రాబ్యాంక్ నుండి తీసుకొని ఇద్దరు పారిపోతూవుండగా, ఇండియన్ సిల్కు హౌసు యజమానిచెప్పి వారిని విజయవాడలో పట్టుకొని తీసుకొచ్చి నర్సాపురం పోలీసువారికి అప్పగించారు.

ఇటీవల గాంధీజయంతి సందర్భమున విడుదల చేసిన సేరస్తుల ఎకరగిన విహార కాలపోవడంవలన ఈ స్థితి ఏర్పడినదని ఇక్కడి ప్రజలు చెప్పుకొంటూవున్నారు. (వి. వి)

కంట్రోల్ కమిషన్ నుండి కెనడా ఉపసంహరణ

అమెరికా విచారం

వాషింగ్టన్, నవంబరు 10

జెనీవా, కాంబోడియాలోని అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ నుండి ఉపసంహరించుకోవాలని కెనడా తీసుకున్న నిర్ణయం పట్ల అమెరికా విచారాన్ని వ్యక్తం చేసింది.

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ తన కార్యకలాపాలు నిర్వహించటంలో విఫలమయినందువలన కమిషన్ నుండి ఉపసంహరించుకున్నట్లు కెనడా తెలియజేసింది.

కొత్త ప్రాంతాలకు బంజరు ఉద్యమం

బోధ్ తాలూకా బంజరు ఆక్రమణదారుల సభ నిర్ణయం

బోధ్, నవంబరు 10

ఆదిలాబాదుజిల్లా బోధ్ తాలూకాలోని 65 గ్రామాలకు చెందిన సుమారు 300 మంది బంజరుసాగుదార్ల ప్రతినిధుల సమావేశం తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ యస్. నారాయణ అధ్యక్షతన బోధ్‌లో అక్టోబరు 31 వ తేదీన జరిగింది.

తాలూకాలోని 50 గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల మంది భూమిలేని నిరుపేదలు సుమారు 7000 ఎకరాల భూమి ఆక్రమించుకుని, సాగుకు సిద్ధం చేశారు. బంజరు ఆక్రమణ ఉద్యమంలో మహిళలు కూడ పాల్గొనేట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

తాలూకాలో మొత్తం 3,27000 ఎకరాల భూమిలో ప్రస్తుతం సాగవుతున్నది 1,30,000 ఎకరాలు. రిజర్వు ఫారెస్టు 1,48,500 ఎకరాలు. 27 తేదీనాగ గ్రామాలకు చెందిన 42,000 ఎకరాల భూమి మొత్తం 60 శాతం బంజరు వుంది.

బంజరు ఆక్రమణ ఉద్యమాన్ని నూతన ప్రాంతాలకు విస్తరింపచేయడానికి సమావేశం నిర్ణయించింది.

బాపట్ల తాలూకాలో బంజరు సత్యాగ్రహం

బాపట్ల, నవంబరు 10

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకాలో అక్టోబరు 27 వ తేదీనుండి 31 వరకు జరిగిన పాదాక్రాంతుల ఆక్రమణదార్ల సత్యాగ్రహం పెద్ద సంఖ్యలను కలిగించింది. ఈ ఉద్యమం 1954 వ సంవత్సరంలో జరిగిన రొంపేరు బంజరు సత్యాగ్రహాన్ని గుర్తుకు తెచ్చింది.

ఈ సందర్భంగా వాడ రేవు ఏరియాకు చెందిన 5 గ్రామాలనుండి. చీరాల ప్రాంత గ్రామాలు 6, కారంచేడు ప్రాంతానికిచెందిన 7 గ్రామాలనుండి 220 మంది వ్యవసాయ కార్మికులుమరొండపాలెం ప్రాంతానికిచెందిన 8 గ్రామాలనుండి 45 మంది. కనుపర్తిపాలెం నుండి ముగ్గురు. కొత్తపాలెం నుండి 67 మంది, దేవరపాడునుండి ఒకరు. చెరువు ఎల్లినుండి 13 మంది, బాపట్ల టౌనునుండి 60 మంది, బాపట్ల ఉప్పరపాలెం నుండి 25 మంది మొత్తం 451 మంది వ్యవసాయ కార్మికులు అరెస్టయ్యారు.

వీరిలో 46 మందిని బెయిలుపై విడిచిపెట్టారు. 67 మందికి 2 వారాలు శిక్షపడింది. 318 మందికి 3 రోజులు శిక్షవిధించారు. వీరిలో 29 మంది స్త్రీలు వున్నారు.

ఈ బంజరు ఆక్రమణ ఉద్యమం ఒక వైపున కాంగ్రెసువారి ప్రచారాన్ని, మరొక వైపున మార్క్సిస్టుల ప్రచారాన్ని ఎదుర్కొని అత్యంత ఉత్సాహవంతంగా జరిగింది.

అక్టోబరు 27 నుండి 31 వరకు జరిగిన సత్యాగ్రహాల సందర్భంగా జరిగిన దుర్జేగం పులో వెయ్యిమంది వరకు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

భువనగిరిలో రిక్షా కార్మికసంఘం

హైదరాబాద్, నవంబరు 10

నల్లగొండజిల్లా భువనగిరి పట్టణంలోని రిక్షా కార్మికులు నవంబరు 2 వ తేదీన సమావేశమై యూనియన్‌ను ఏర్పాటు చేసుకుని ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధింప చేయాలని తీర్మానించారు. పోలీసు సబిన్‌స్పెక్టరు దౌర్జన్యాన్ని సంఘటితంగా ఎదిరించాలని తీర్మానించుకున్నారు. రిక్షా కార్మికులు రిక్షాలు కొనుక్కునేందుకు స్టేట్‌బ్యాంకు అప్పులు యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

సంఘ అధ్యక్షులుగా శ్రీ ఎం. ప్రకాశరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. అరవయ్య కార్యదర్శిగా శ్రీ కోలాకిషన్, సహాయ కార్యదర్శిగా శ్రీ జమ్మయ్య. కోశాధికారిగా మల్లేశాన్ని ఎన్నుకున్నారు. మరో 8 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఆంధ్ర చేనేత సహకార మిల్లుకు డైరెక్టర్ల ఎన్నిక

గుంతకల్లు, నవంబరు 5

ఆంధ్ర చేనేత సహకార మిల్లుకు డైరెక్టర్ల ఎన్నిక అక్టోబరు 30 వ గుంతకల్లు మిల్లులో జరిగింది. 10 స్థానాలలో 8 స్థానాలకు పోటీలేదు. కర్నూలుజిల్లా స్థానానికి శ్రీ చిన్నూరి వెంకటసుబ్బయ్యకు 11 ఓట్లు. వీరితో పోటీచేసిన శ్రీ యన్. వి. రమణయ్యకి 5 ఓట్లు వచ్చాయి. 3 గురు ఓటింగులో పాల్గొనలేదు. చిన్నూరి వెంకటసుబ్బయ్య గెలుపొందినట్లు ప్రకటించారు. (రమణయ్య మాజీ డైరెక్టరు) ఎర్రమ గోదావరి, కృష్ణాజిల్లాలకు కలిపి 15సీటులు పోటీ జరిగింది. కొడాలి వెంకటేశ్వరావుకు 23 ఓట్లు, గుడిసెట్ల కోట మోటయ్యకు 11 ఓట్లు వచ్చాయి. ఇద్దరు ఓటింగులో పాల్గొనలేదు.

వెంకటేశ్వరరావు గెలిచినట్లు ప్రకటించారు.

సాయంత్రం 5 గంటలకు డైరెక్టర్ల సమావేశమై శ్రీ చిట్టా వెంకటసుబ్బయ్యను ఛైర్మన్‌గాను, శ్రీ అయ్యగారి సుబ్బయ్యను వైస్ చైర్మన్‌గాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

తూనికిపాడులో 144 సెక్షన్

భూస్వాముల కొమ్ముకానిన సబ్ ఎయిన్‌స్పెక్టర్

తిరువూరు, నవంబరు 10

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా తునికిపాడులో భూస్వాముల ఆధ్వర్యంలోనున్న పేద వ్యవసాయ కార్మికులు గ్రామ సాముదాయక పోరంబోకు (ఎర్రిగడి పోరంబోకు) సుమారు 200 ఎకరాల భూమిని దున్ని సైజు వేశారు.

కాని తిరువూరు పోలీసు సబిన్‌స్పెక్టరు యీ నెల 1 వ తేదీన ప్రకటించి. 144 వ సెక్షన్ విధించి. అక్రమణదారులు పొలంలోనికి వెళ్ళకుండా నిషేధం విధించారు.

ఈ సమస్యపై ప్రభు

విశాలాంధ్ర

1969 నవంబరు 11 మంగళవారం

తుఫాను బాధితులకు తక్షణం సహాయం

కోస్తా జిల్లాలలో నవంబరు 7 వ తేదీన సంభవించిన తుఫాను బీభత్సం వేసవికాలంలో వచ్చిన తుఫానును మించి పోయినట్లు ఇంతవరకు అందుతున్న అసమగ్ర వార్తలనుబట్టే తెలుస్తూంది.

వర్షంతక్కువే అయినా, ప్రచండవాయు విజృంభణతో ప్రళయమే దాపురించినట్లుగా ఈతుఫాను వీచింది. శ్రీకాకుళంజిల్లా మొదలు గుంటూరుజిల్లావరకు ఈవిధ్వంసకాండ వ్యాపించినప్పటికీ ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల్లో కనీవిని ఎరుగనంత భయానకంగా తుఫాన్ బీభత్సం ఉంది.

సముద్రానికి పదిపదిహేనుమైళ్ళచేరువవరకు ఉన్నప్రాంతాల్లో ఏ తోటపైరులు మిగలలేదు. అయిదారు మైళ్ళలోపున్న గ్రామాలలో ఇళ్ళువాకిళ్ళు, పేదల నివాస ప్రాంతాలన్నీ భూమట్టం అయిపోయినాయి. డాబాలు మిగిలినవేమో కాని, పెంకుటిళ్ళ కప్పులు సైతం గాలి కెగిరిపోయాయి. రైసుమిల్లుల, పంచదార మిల్లులు,తదితర ఫ్యాక్టరీల కప్పులు లేచిపోయి ధాన్యం, బియ్యం, పంచదార కూడా నష్టానికి లోను అయినాయి. సినిమాహాలులు, స్కూళ్ళు, కాలేజీల భవనాలు, పెద్దలు విపరీతంగా దెబ్బతిన్నాయి.

ఇండ్లకప్పులు, రేకులు ఎగిరిపోయి, కూలిపోయి, విద్యుచ్ఛక్తి తీగలు తెగిపోయి, వరదలో మునిగిపోయి ఇంతవరకు తెలిసిన సమాచారంబట్టి 70 మందిపైగా మరణించారు. ఇవి కొన్నిప్రాంతాల నుండి వచ్చిన వార్తలు. ఇంతవరకు ఏ వార్తా సంబంధాలులేని వేలాది గ్రామాలలో ఎంతమంది మరణించారో ఎంత విధ్వంసకాండ జరిగిందో మరికొన్ని రోజులవరకు తెలియదు.

మే మాసంలో సంభవించిన తుఫాను అక్టోబరు నెలలో కుంభవృష్టి, ఇప్పుడు మళ్లీ తిరిగి భయంకరమైన తుఫానుతో ఈ నాల్గు జిల్లాల్లోని లక్షలాది ఎకరాల వరి పంట ఇదివరకు ఎన్నడూ లేనంత విధ్వంసానికి గురిఅయింది. అరటి, నిమ్మ, కూరగాయలతోటలు నూటికి నూరుపాళ్ళు ధ్వంసమైపోయాయి. చెరకు, కొబ్బరితోటలు కూడా విపరీతంగా, పోయాయి. వరి పంట సగానికి సగం మూడువంతులు కూడా నష్టపడిపోయాయి.

ఏ విధంగా చూసినా పంటల నష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం అనేక కోట్ల మీదనే ఉంటుందనడం నిస్సందేహం.

రోడ్లపై కూలిన చెట్లను తొలగించి రాకపోకల సౌకర్యాలు వార్తాసౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సరఫరా మొదలైనవి కల్పించడానికి ఒక్కమాటలో పౌర జీవితాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని యుద్ధ ప్రాతిపదికపై అధికారులు కదిలించనిదే లక్షలాది తుఫాను బాధితులకు సత్వర సహాయం అందదు. కలెక్టర్ల అధీనంలో ఉన్న స్వల్ప మొత్తాలు ఈ సహాయ కార్యక్రమాలకు ఏ మూలకు సరిపోవు.

అందుచే రాష్ట్ర ప్రభుత్వం తక్షణం, ఈ నాల్గు జిల్లాలకు పెద్ద యెత్తున సహాయం ప్రకటించాలి. కేంద్ర నిధులనుండి కూడా సత్వర సహాయం అందించేటట్టు చూడాలి.

ఈ నాల్గు జిల్లాలకు ప్రభుత్వం శిస్తు రెమిషన్ ప్రకటించి రైతాంగానికి తక్కువ రుణాలు విరివిగా యివ్వాలి. చనిపోయిన వారి కుటుంబాలకు, పేదలు తమ యిళ్ళు, వాకిళ్ళు నిర్మించుకోడానికి తక్షణ సహాయం అందించాలి.

అధికార్ల సహాయ కార్యక్రమాలను త్వరిత పరచడానికి, సక్రమ పంపిణీ జరిపించడానికి తుఫాన్ బాధితుల సహాయానికై అన్ని పక్షాలతో కూడిన అనధికార సంఘాలను ఎక్కడికక్కడ ఏర్పరచడం కూడా అవసరమని మా విజ్ఞప్తి.



కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణకై పొగతోటలు వేయుటకు ఈ నెల 5వ తారీఖు పొలం పోతున్న ఒంగోలు తాలూకా పేర్నమిట్ట వ్యవసాయ కార్మికులు

కమ్యూనిస్టుపార్టీకి పేర్నమిట్ట గ్రామ కష్టజీవుల కానుక

ఒంగోలు, నవంబరు 10

ఒంగోలు తాలూకా. పేర్నమిట్ట గ్రామ వ్యవసాయ కార్మికులు స్త్రీలు 80 మంది, పురుషులు 45 మంది మొత్తం 125 మంది కలసి పొగతోట నాటుకు వెళ్ళి, తద్వారా వచ్చిన రు. 116 లు తాలూకా కమ్యూనిస్టు పార్టీకి విరాళంగా యిచ్చారు.

ఆదుకునతాకా లెగరవేస్తూ. 'కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్.' వ్యవసాయ కార్మిక సంఘం వర్ధిల్లాలి' అంటూ నినాదాలిస్తూ అరిసిన ఈరేగింపు గ్రామపేర ప్రజల్లో ఉత్తేజం కలిగించింది.

ఈరేగింపుకు శ్రీయుతులు మూకతోటి కోటయ్య, మిడసల వీరాస్వామి, మన్నం కోటయ్య, నూకతోటి నుబ్బారావు ముత్తన వీరయ్య నాయకత్వం వహించారు.

ఈరేగింపు అనంతరం తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నల్లూరి అంజయ్య వ్యవసాయ కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ పేదల తరిపున వారి హక్కుల సాధనకు నిజమైన త్యాగాలు చేసే భారతకమ్యూనిస్టుపార్టీకి విరివిగావిరాళాలిచ్చి పెంచిపోషించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

తర్వాత తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ మిడసల వెంకటసుబ్బయ్య, వ్యవసాయ కార్మిక సంఘ అవశ్యకతను వివరించారు.

శ్రీ మండు విరయ్య కూడా మాట్లాడారు.

ఒంగోలు తాలూకాలో ఇండ్లకు, బంజర్లకు పట్టాలు ప్రదానం

ఒంగోలు, నవంబరు 10

ఒంగోలు తాలూకా గ్రామాలకు చెందిన 903 మందికి యిండ్లస్థలాల పట్టాలు. 982 మందికి సాగుబూములకు జాతీయాధికార పట్టాలు ఆంధ్రరాష్ట్రావతరణనందర్భంగా తాలూకా ఆఫీసువద్ద యిచ్చారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సబ్ కలెక్టర్ శ్రీ వి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

స్థానిక శాసనసభ్యుడు శ్రీ చింతా రామచంద్రారెడ్డి పట్టాల ప్రదానం చేశారు.

అనేక సంవత్సరాల నుండి నేటివరకూ బంజర్లకు పట్టాలివ్వాలని, పోరాటం సాగిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘ నాయకులను గాని, కమ్యూనిస్టు పార్టీ నాయకులను గాని ఏలినవారుండా కాంగ్రెసు వారిచే పట్టాలు యిప్పించిన కలెక్టరు తర్కాను పేదలు గర్తించారు.

గత గుంట హరిజనులకు 55 యిండ్లకు, కొత్తపట్నం యానాదులకు 177 యిండ్లకు, ఒంగోలు కొండ పోరంబోకులోని యిండ్లకు 71 మందికి పట్టా లిచ్చారు.

పాదర్తి గ్రామం వారికి 303 మందికి, రామాపాలెం గ్రామం వారికి 286 మందికి బంజరుకు జాతీయాధికార పట్టా లిచ్చారు.

యువజన సంఘానికి రు. 100 లు విరాళం

శ్రీనివాసపురం, నవంబరు 10

పశ్చిమ గోదావరిజిల్లా, శ్రీనివాసపురం గ్రామ యువజన సభ్యులు ఈ నెల 1 వ తేదీన జంగారెడ్డి గూడెంలో జరిగిన తమ సంఘానికి రు. 100 లు విరాళంగా యిచ్చారు.

యువకుల శ్రమదానం

శ్రీనివాసపురం హరిజనపేటకు దక్షిణపు కొండపుంత గుడిసెలకు 7 సంవత్సరాలయినా సంచాయితీ శ్రద్ధ తీసుకోలేదు అగండిని గ్రామయువకులు ఈనెల 3 న పల్లాంగు దూరంనుండి మట్టి త్రవ్వించి బస్తాలో లాగి ఆ గండి పూడ్చారు. నరదదారినుండి తమ పేటను రక్షించినందుకు హరిజనులు ఆ యువకులకు కొనియాడారు.

గూడూరులో లలిత సంగీత, సినిమా పాటల పోటీలు

గూడూరు, నవంబరు 10

నెల్లూరుజిల్లా, గూడూరులో శ్రీ కారిదాస కళాపరిషత్ దశమ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబరు 2 వ వారంలో రాష్ట్ర స్థాయిలో లలిత సంగీత, సినిమా పాటల పోటీలు నిర్వహిస్తాడు.

పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు నిచ్చి సంగీత విద్వాంసుల సత్కారాలు యివ్వబడును.

వివరాలకు కార్యదర్శి, శ్రీ కారిదాస కళా పరిషత్, గూడూరు అని రాయండి లేదా ఫోను నెం. 55 కు సంప్రదించవచ్చును.

ఒంగోలు తాలూకాలో పేర్నమిట్ట గ్రామ కష్టజీవుల కానుక

శ్రీ యల్లమందారెడ్డి విశ్రాంతి

విజయవాడ, నవంబరు 10

హైపాయిడ్ జ్వరం కారణంగా అస్వస్థులైన రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ యల్లమందారెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకొంటున్నారు. శ్రీ యల్లమందారెడ్డి గత నెల 18 నుండి ఒంగోలులో శ్రీ బి. వి. యల్. నారాయణ హాస్పిటల్లో చికిత్సపొందారు.

శ్రీ గోవిందరాజు వెంకటకృష్ణారావుకు అభినందనలు

గుంటూరు, నవంబరు 10

1969 సోవియట్ భూమివారి నెహ్రూయువార్డు గుంటూరు వాస్తవ్యులు శ్రీ గోవిందరాజు వెంకటకృష్ణారావుకు లభించింది.

ఈ విషయం తెలియగానే ఇన్కమ్ కార్యకర్తలు శ్రీయుతులు గొళ్ళమూడి నారాయణరావు, కాట్రగడ్డ గంగయ్య, కుమారి బి. ప్రభావతి, కొండేపూడి శ్రీనివాసరావు, గూనవల్లి నాగేశ్వరరావు, దానిలాల వీరభద్రరావు, కె. బలరామరాజు, రంగదాసి ప్రభృతులు శ్రీ గోవిందరాజు వెంకటకృష్ణారావు యింటికి వెళ్ళి ఆయనకు అభినందనలు తెలిపారు.

లెనిన్ జీవిత చరిత్రను రచించిన ప్రతను భారతీయులు, 71 సంవత్సరాల శత వృద్ధులు శ్రీ కృష్ణారావు.

'సోవియట్ భూమి' పత్రికా నిర్వాహకులు నెహ్రూ అవార్డు కమిటీవారు తమ గంధానికే బహుమతి ప్రకటించటం ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని కలుగజేస్తోందని శ్రీ కృష్ణారావు అన్నారు.

లారీ ఢీకొని యువకుని మృతి

విజయవాడ, నవంబరు 8

విజయవాడ - హైదరాబాద్ రోడ్ పై కేతనకొండవద్ద ఎ. పి. కె. 1778 లారీ ఢీకొనగా 20 సంవత్సరాల యువకుడు అక్కడి కక్కడే మరణించాడు. మరణించిన యువకుడు నేలం ప్రాంతంనుండి వచ్చి కేతనకొండవద్ద క్వారీలో పని చేస్తున్నాడని తెలిసింది. ఆ యువకుని పేరు రాములు. లారీ డ్రైవర్ ఆపకుండా పోలుకుపోయాడు. ప్రజలు లారీని ఆపడానికి ప్రయత్నించారు గాని డ్రైవర్ తప్పించుకుని లారీ తీసుకు వెళ్ళిపోయాడు.

శ్రీ గోవిందరాజు వెంకటకృష్ణారావుకు అభినందనలు

గుంటూరు, నవంబరు 10

1969 సోవియట్ భూమివారి నెహ్రూయువార్డు గుంటూరు వాస్తవ్యులు శ్రీ గోవిందరాజు వెంకటకృష్ణారావుకు లభించింది.

ఈ విషయం తెలియగానే ఇన్కమ్ కార్యకర్తలు శ్రీయుతులు గొళ్ళమూడి నారాయణరావు, కాట్రగడ్డ గంగయ్య, కుమారి బి. ప్రభావతి, కొండేపూడి శ్రీనివాసరావు, గూనవల్లి నాగేశ్వరరావు, దానిలాల వీరభద్రరావు, కె. బలరామరాజు, రంగదాసి ప్రభృతులు శ్రీ గోవిందరాజు వెంకటకృష్ణారావు యింటికి వెళ్ళి ఆయనకు అభినందనలు తెలిపారు.

లెనిన్ జీవిత చరిత్రను రచించిన ప్రతను భారతీయులు, 71 సంవత్సరాల శత వృద్ధులు శ్రీ కృష్ణారావు.

'సోవియట్ భూమి' పత్రికా నిర్వాహకులు నెహ్రూ అవార్డు కమిటీవారు తమ గంధానికే బహుమతి ప్రకటించటం ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని కలుగజేస్తోందని శ్రీ కృష్ణారావు అన్నారు.

'నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శనకు సన్నద్ధం కావాలి'

శ్రీ ప్రతాపరెడ్డి ప్రకటన

హైదరాబాద్, నవంబరు 10

నవంబరు 17 వ తేదీన పార్లమెంటు ముందు ప్రదర్శనకు పార్లమెంటు విద్యార్థి, యువజనులంతా సిద్ధం కావాలని విద్యాసంస్థలలో సంతకాల సేకరణ త్వరలో పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్ యువజన సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ ప్రతాపరెడ్డి ప్రకటించారు.

ప్రదర్శన తారీఖు పదిరోజులు మాత్రమే వుందని ఢిల్లీనుండి అందిన తాజా సమాచారం ప్రకారం వివిధ ప్రాంతాలనుండి అధికసంఖ్యలో ప్రతినిధులు వస్తున్నారని మన రాష్ట్రంనుండి కూడా ఇదివరకే నిర్ణయించినట్లుగా 5 వందలమంది ప్రతినిధులు వెళ్లాలని అన్నారు. అన్ని జిల్లాలకు కోటాలు యివ్వబడ్డాయని ఆకోటాల ప్రకారం ప్రతినిధులను తప్పక పంపవలసిందిగా జిల్లా సంఘాలను కోరారు.

రైళ్ళద్వారా వెళ్ళవలసినవారు వెంటనే తమ టిక్కెట్లు రిజర్వు చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక బస్సు ఏర్పాట్లు కూడా చేయబడ్డాయని అలా బస్సుల్లో వెళ్ళవలసినవారు 50 రూపాయలు, కొల్లి నాగేశ్వరరావు భవనం, విజయవాడ-4 అడ్రసుకు మనియార్డరు చేసి సీటు రిజర్వు చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నుండి రైళ్ళో వెళ్ళదలచినవారు వెంటనే ప్రతాపరెడ్డి ఎ. ఎ. టైఎస్. హిమాయత్‌నగర్, హైదరాబాద్-29 కి 50 రూపాయలు మనియార్డరుద్వారా పంపిన సీటు రిజర్వు చేయబడుతుందని సూచించారు

ఇంతవరకు సంతకాలు సేకరించిన పత్రాలను వెంటనే హైదరాబాద్ కార్యాలయానికి పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ప్రతినిధులకు సూచనలు

ఢిల్లీ వచ్చే ప్రతినిధులకు సూచనలు: బందాలు, బ్యానర్స్ వెంట తీసుకొనిరావాలి. వివిధ రాష్ట్రాలనుండి వచ్చే ప్రతినిధులకు ఢిల్లీలోని తత్కలాటూరు గార్డన్స్‌లో బస ఏర్పాటు చేయబడింది తక్కువ ధరలో భోజన ఏర్పాట్లు. ప్రత్యేక క్యాంటీన్లు ఏర్పాటు చేయబడుతున్నవి. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో 16, 17 తేదీలలో వాలంటీర్లు వుంటారు. ఢిల్లీలో దలి ఎక్కువగావుంటుంది. కాబట్టి రగ్గులు లేదా గొంగళ్లు, వస్త్రాలు, స్వెట్టర్లు వెంట తెచ్చుకోవాలి.

మహారాష్ట్ర "సిండికేటు"కు లాటరీలో రు. 50 లు

బొంబాయి, నవంబరు 7

మహారాష్ట్ర మంత్రివర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నాయకత్వాన సిండికేట్‌గా యేర్పడి లాటరీ టిక్కెట్లు కొంటోంది.

ఈ దీపావళి సందర్భంలో ఒక డ్రా లో సిండికేటు 50 రూపాయల బహుమతి లభించింది.

అవినీతికి ఆటపట్టయిన ఆకివీడు పోలీసు స్టేషన్

—అధికారుల మౌనంలో ఆంతర్యం?

(విశాలాంధ్ర విలేకరి)

ఆకివీడు, నవంబరు 10

పశ్చిమ గోదావరిజిల్లా, ఆకివీడు పోలీసు స్టేషన్‌లో అసమర్థత, అవినీతి పెరిగిపోయిన కారణంగా గ్రామంలో దొంగతనాలు, జూదాలు, తదితర అవినీతి కార్యకలాపాలు నిరాటంకంగా సాగుతున్నాయి.

ఇటీవల జరిగిన దొంగతనాల గురించి పోలీసువారిని అడిగితే గాంధీ శత జయంతి సందర్భంగా దొంగలను ప్రభుత్వం వదిలివేసిన కారణంగా దొంగతనాలు జరుగుతున్నాయంటున్నారు.

గత రెండేండ్లుగా ఈ పోలీసుస్టేషన్ రక్షణలోనడవటం లేదని వ్యాపారస్తులు అధికారులకు రిపోర్టులు యిచ్చినా ఎలాంటి చర్య తీసుకోలేదు.

రూట్ లేని పెంపోను లైసెన్సు లేని 15 సంవత్సరాల క్రిందటివాళ్ళు తిప్పటం, రూట్ లేని లారీలు నిర్భయంగా తిరగటం పోలీసులకు లంచాలు ముట్టినందువల్లనే యనేది యదార్థం.

ఏవిధంగా చూసినా ప్రజలను కాపాడలేని సబ్‌ఇన్‌స్పెక్టర్ 2 నెలల నుండి శెలవుపెట్టి బదిలీకి ప్రయత్నం చేస్తున్నాడు. అప్పటి నుండి ఛార్జి పుచ్చుకొన్న అసిస్టెంటు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆయన అడుగుజాడలలో పాటిస్తున్నారు.

ఈ విషయాలు జిల్లా పరిషత్ సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు తెలియవా? తెలిసీ వూరుకొనుటలో ఆంతర్యం?

ఈ విషయాలన్నిటి స్థానిక పత్రికా ప్రతినిధులు అడిగితే తేనుపెట్టి కొట్టుకుంటున్నారని బెదరించడం కొసమెరుపు.

ఇఫుం పరిశ్రమల స్థాపనకు 170 దరఖాస్తులు

యువ సాంకేతికుల నుండి

హైదరాబాద్, నవంబరు 6

లఘు పరిశ్రమలు స్థాపించుకొని తమ కాళ్ళపై తాము నిలబడే తలంపుతో మన రాష్ట్రంలోని యువ సాంకేతికుల నుండి ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు 170 దరఖాస్తులు అందాయి

కార్పొరేషన్ 20 దరఖాస్తులను ఆమోదించి బ్యాంకులకు సిఫారసు చేసింది. బ్యాంకులు కూడా ఆ దరఖాస్తులను పరిశీలించాయి. త్వరలో యువ సాంకేతికులకు రుణాలు మంజూరు చేయనున్నామని కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మూరపరెడ్డి చెప్పారు.

ఈ విధమైన సహకార పథకం దేశంలో ఇదే ప్రథమమని, పలు రాష్ట్రాల దృష్టిని ఆకర్షించిందని శ్రీ రెడ్డి చెప్పారు. వివిధ ఇంజినీరింగ్ అంశాలపై 85 సభ్యకాలను కార్పొరేషన్ సిద్ధం చేసింది.

సాంకేతికులకు వివిధ బ్యాంకుల నుండి రుణాలతోపాటు, కార్పొరేషన్ స్వయంగా బాలానగర్‌లో షెడ్స్ కాలనీ పారిశ్రామిక వాటికను నిర్మిస్తున్నది ఇక్కడ రు 15 60 లక్షలతో 25 షెడ్లు నిర్మిస్తారు. ప్రతి షెడ్‌కు రు. 600 ల వంతున వాణిజ్యాల వర్ధతిపై సాంకేతికులకు ఇస్తారు. అంతేకంగా ఇరు సాంకేతికులకు చెందుతాయి వీటినిర్మాణానికి కార్పొరేషన్ రు. 5.60 లక్షలు ఖర్చు పెడుతున్నది మిగతా 10 లక్షలు రాష్ట్ర ద్రవ్య సహాయకసంస్థనుండి సమకూరుతుంటుంది.

ఈ 20 మంది సాంకేతికుల దరఖాస్తులు గాక, మరో 50 మంది సాంకేతికుల దరఖాస్తులు ఓ ఎమ్ రోజుల్లో బ్యాంకులకు పంపబడనున్నవి. వీరు ఇదివరకే శిక్షణ పొందిన వారుకాబట్టి తిరిగి శిక్షణ అవసరంలేదు.

మిగతా వందమంది మాసంలోఅంపాటు శిక్షణ నిమిత్తం లఘుపరిశ్రమల విస్తరణ శిక్షణా సంస్థకు రాజేంద్రనగర్‌లోని ఇంటిగ్రేటెడ్ శిక్షణ కేంద్రానికి పంపబడతారు. డిసెంబరు 1 నుండి వీరి శిక్షణ ప్రారంభమవుతుంది.

ఈ శిక్షణ కార్యక్రమం నిమిత్తం కార్పొరేషన్ రు. 10 వేలు కేటాయించిందని శ్రీ రెడ్డి చెప్పారు.

25 షెడ్‌లలో మూడవ మరో పారిశ్రామిక వాటిక నిర్మించవలసి వుంటుందని ఈ వాటికను ద్రవ్యసహాయం చేయడానికి స్టేట్ బ్యాంకు అంగీకరించిందని శ్రీ మూరపరెడ్డి చెప్పారు.

దారిద్ర్యం, అజ్ఞానానికి వ్యతిరేక పోరాటం

రాష్ట్రపతి ఉద్ఘాటన

అహమదాబాద్, నవంబరు 10

అర్థిక సాంఘిక అసమానతలు లేని సమాజ స్థాపనకు, దారిద్ర్యానికి, అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించటమే ప్రస్తుతం మన ముందున్న ప్రధాన కర్తవ్యమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఈ నెల 18 వ గాంధీజీ పరిశోధనా సంస్థ రజతోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ శ్రీ గిరి పై విధంగా తెలియజేశారు.

గతాన్ని గుడ్డిగా విమర్శించటం మంచిది కాదని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దటానికి ప్రాచీన సాంప్రదాయాలను వుపయోగించుకోవాలని ఆయన అన్నారు.

అంతకు ముందు విమానాశ్రయంలో శ్రీ గిరికి రాష్ట్ర గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ గిరి వెంట ఆయన సతీమణి కొంతమంది కుటుంబ సభ్యులు వచ్చారు. తరువాత వస్త్రాలంలోని ఉన్నతాధికారులను శ్రీ గిరికి పరిచయం చేశారు.

రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శ్రీ గిరి యిక్కడికి రావటం యిదే ప్రథమం.

బెంగాల్‌లో సామూహిక శాంతియుత ప్రతిఘటన

బంగ్లా కాంగ్రెసు నిర్ణయం

కలకత్తా, నవంబరు 10

బెంగాల్ ఐక్య సంఘటనలో పార్టీల మధ్య సంఘర్షణలు, అరాజకత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాపితంగా సామూహిక శాంతియుత ప్రతిఘటన ఉద్యమాన్ని అమలు పరచాలని బంగ్లాకాంగ్రెసు రాష్ట్ర కార్యవర్గం ఈ నెల 6 వ ఇక్కడ సమావేశమై నిర్ణయించింది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, బంగ్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌కుమార్ ధారా పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రతిఘటన ఉద్యమానికి శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వం వహిస్తారని తెలియజేశారు.

పెద్ద పార్టీ అన్న దురహంకారంతోనూ, గూండాయిజంతోనూ మార్క్సిస్టు పార్టీ వ్యవహరిస్తోందని శ్రీ ధారా విమర్శించారు.

ఒకవేళ పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం విచ్ఛిన్నమైతే దానికిపూర్తిబాధ్యతమార్క్సిస్టు పార్టీదేనని అన్నారు.

బంగ్లా కాంగ్రెసుతోను ఇతర పార్టీలతోను గిరి కట్టాలు పెట్టుకొని ఐక్యసంఘటనను విచ్ఛిన్నంచేయడానికి మార్క్సిస్టుపార్టీ చూస్తోందని శ్రీ సుశీల్ కుమార్ ధారా పేర్కొన్నారు.

కేరళలో వచ్చిన సరిదామాదా పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడలేదని, మార్క్సిస్టుపార్టీ మినహాయించి పార్టీలతోఒక ప్రత్యామ్నాయ మంత్రి వర్గం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన గురించి తామింతవరకు ఆలోచించ లేదన్నారు.

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనలో కొన్ని పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, ఐక్యసంఘటనకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్న శ్రీ పి. సుందరయ్య ఆరోపణను ప్రస్తావిస్తూ ఐక్యసంఘటన పార్టీలలో తాము (మార్క్సిస్టులు) జోక్యాయిజాన్ కొనసాగాలో లేదో నిర్ణయించుకోవాలని శ్రీ ధారా అన్నారు.

బంగ్లా కాంగ్రెసుప్రతినిధులు లేకపోవడం వల్ల ఐక్యసంఘటన సమావేశం నిన్న రాత్రి రద్దయింది.

ఐక్యసంఘటన కమిటీ సమావేశాన్ని తమ పార్టీ బహిష్కరించిందన్న వార్తను బంగ్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీ ఖండించారు.

రాష్ట్ర భారీ, గ్రామీణ పరిశ్రమల శాఖ పరిధిలోవున్న అవకతవకలపై విచారణ జరపడానికి కలకత్తా నుండి సైకోలు న్యాయమూర్తి శ్రీ [illegible] ఆధ్వర్యంలో [illegible] ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం

నవంబరు 21 నుండి

న్యూఢిల్లీ, నవంబరు 10

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సమావేశం నవంబర్ 21 వ తేదీ నుండి మూడు రోజులపాటు యిక్కడ జరుగుతుంది.

కాంగ్రెస్ పార్టీలో చీలిక వలన ఏర్పడిన రాజకీయ పరిస్థితిపైన, బెంగాల్, కేరళ ఐక్య సంఘటనల పని తీరుపైన, యింకా ఇతర అంశాలపైన జాతీయ సమితి చర్చిస్తుంది.

ప్రధానికి మార్క్సిస్టు పార్టీ మద్దతు

శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా ప్రకటన

సిరాయ్‌పూర్, నవంబరు 10

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గాన్ని కూలదోయడానికి జనసంఘ్, స్వతంత్ర పార్టీలతోకలిసి సిండికేట్ కుట్రలు పన్నినా తమపార్టీ శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గాన్ని బలపరుస్తుందని పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా ఈనెల 8 వ ఇక్కడ తెలియజేశారు.

ఇక్కడకు పది కిలోమీటర్ల దూరంలో వున్న భద్రేశ్వర్‌లో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ పై విధంగా పేర్కొన్నారు.

కేరళలో అడిన అదే పద్ధతిలోబెంగాల్‌లో ఆడి, ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నిస్తున్నారని పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీని విమర్శించాడు

ప్రజాశ్రేయస్సుకై కాంగ్రెసు చీలినా ఫరవాలేదు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

దాచేపల్లి, నవంబర్ 10

ప్రజా శ్రేయస్సుకై కొత్త విధానాలు చేపట్టటంవలన కాంగ్రెసుపార్టీ చీలిపోయినా ఫరవాలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 8 న ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ బ్యాంకుల జాతీయకరణ పెద్ద విప్లవమేమీ కాకపోయినప్పటికి, సన్నకారు ప్రజలకు బ్యాంకుల డిపాజిట్లు ఇస్తున్న ఉపయోగపడగలవని ముఖ్యమంత్రి అన్నారు.

వినోద యాత్రా కేంద్రంగా 'సాగర్'

వీలర్ ఆశాభావం

హైదరాబాద్, నవంబరు 10

సుందరమైన వైశాల్యం నడుమనున్నా కూడిన నాగార్జునకొండ ప్రధాన వినోదయాత్రా కేంద్రం కావాలన్న అభిప్రాయాన్ని ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త సర్ మోర్టిమర్ వీలర్ వ్యక్తంచేశారు.

బ్రిటన్, అమెరికాలకు చెందిన 24 మంది పురావస్తు శాస్త్రజ్ఞుల బృందానికి నాయకత్వం వహించి, నాగార్జునకొండను, రాజధానిలోని చారిత్రాత్మక కట్టడాలను సందర్శించారు. ఈబృందం ఈనెల 5 ఉదయం బెంగుళూరు బయలుదేరి వెళ్ళింది.

స్వేచ్ఛామార్కెట్‌లో చక్కెర ధరనుబట్టి చెరకుధర

చెరకుఉత్పత్తిదార్ల డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 10

స్వేచ్ఛా మార్కెట్‌లో చక్కెర ధరకు చెరకు ధరను సమన్వయం ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల సంఘం కార్యాచరణ కమిటీ ఈ నెల 6 వ ఇక్కడ డిమాండ్ చేసింది. చెరకుకు అంగీకార ధర టన్నుకు 100 రూపాయల చొప్పున చెల్లించవలసి ప్రసెజరులు చక్కెరపై సుంకాలపై ప్రభుత్వం విధ్యుక్త ధర్మం తీసుకోవాలని ఈ సమావేశంలో తీర్మానం ఆమోదించారు.

1968-69 సీజన్‌లో టన్ను చెరకుకు 100 రూపాయలు, అదనపు 32 రూపాయలు చెల్లించని మిల్లులపై చర్యలు తీసుకోవాలని స్థానిక చెరకు ఉత్పత్తిదారుల సంఘాల కమిటీ కోరింది.

స్వేచ్ఛా మార్కెట్‌లో చక్కెర ధరతో చెరకు ధరకు సంబంధం లేదని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం [illegible] చక్కెర ధర పెంచడం [illegible] యజమాన్యాలు [illegible] తగ్గించడం [illegible] చెరకు ఉత్పత్తిదారుల సంఘం [illegible] శ్రీ సత్యనారాయణ [illegible] కమిటీ తీర్మానించింది.

ఈ సమావేశానికి శ్రీ [illegible] అధ్యక్షత వహించారు. [illegible] శ్రీ దేవనాథరావు [illegible] తీర్మానాలను [illegible] ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

40 లక్షల ఎకరాల పంటకు దెబ్బ

కూరగాయలు, ఆకుతోటలు విశేషంగా ధ్వంసం

విజయవాడ, నవంబరు 8

విశాఖ, బందరులమధ్య ప్రచండ వాయువులమూలంగా గోదావరి జిల్లాలలో దాదాపుగా నష్టం అపారమనుకుంటున్నారు. కోతకు సిద్ధంగావున్నవరిగింజ రాలిపోవటం పాలు కంకి మీదవున్నగింజ చిట్లి నష్టపడటం జరిగింది. కొండంత ఆశతోవున్న రైతాంగం నిద్రహరు లోనై పోయారు. బాగా పెరిగిన కంది కూడా గాలి దెబ్బతిన్నది. తొన్న కర్రలు కూడా నేల కరచుకున్నాయి. యీ సంవత్సరం పెద్దఎత్తున వర్షాలు కురిసాయి గాని యింతటి పెనుగాలి వీచివుండలేదు.

(వి. వి)

నిన్న చెలరేగిన తుపాను, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలలో 40 లక్షల ఎకరాల పంట ధ్వంసమైనట్లు యిక్కడకుఅందిన సమాచారంతెలుపుతున్నది.

కృష్ణా జిల్లాలో 8 మంది మృతి

కృష్ణాజిల్లాలో నిన్నటి తుపాను వీరత్వంవల్ల 8 మందిని పొట్టబెట్టుకున్నదని తెలియవచ్చింది. బందరులో ఇద్దరు తాంబేలు మరణించారు. గుడ్లవల్లేరులో ఇద్దరు మరణించారు. విజయవాడలో విద్యుద్ఘాతంవల్ల ముగ్గురు. గాలివెబ్బకు తట్టుకోలేక ఒక వృద్ధ రిక్షా కార్మికుడు మరణించారు.

పండగకు వెడుతున్న కొత్త అల్లుళ్ళు

దీపావళి పండుగకు అత్తవారింటికు వెళుతున్నదంపతులు ఎందరో మేనుపాను వల్లాలు మూలంగా రైళ్ళ రాకపోకల అంతరాయం మూలంగా విజయవాడ స్టేషన్‌లో కూర్చోవలసినా బోటులేక తాగటానికి కాఫీ అయినా దొరక్కా ఇబ్బంది పడాల్సివచ్చింది.

24 గంటలపాటు విజయవాడలో మిగతా ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి.

తుపానులో ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న గన్నవరం మీదుగా హైదరాబాదు విమానంలో వెళ్లారు. విమాన సర్వీసులు రద్దవటంవల్ల తిరిగి విజయవాడ వచ్చి రోడ్ మార్గాన మధ్యాహ్నం హైదరాబాదుకు బయల్దేరి వెళ్ళారు.

అలాగే నిన్న మార్గం మీదుగాను వెళ్లు కూలిపోయి రాకపోకలకు అంతరాయం కల్గింది.

అగ్నిప్రమాదం

వర్షం కురుస్తుండగా నిన్న మధ్యాహ్నం గాంధీనగర్ ప్రాంతంలో పెయింట్ డబ్బాలు అంటుకొని మంటలు వ్యాపించి రెండు షాపులు అగ్నికి ఆహుతి అయ్యాయి నష్టం కొలవలేదని అంటారు.

రిక్షా కార్మికుని మృతి

పాత బస్తీలో బలిగాలికి తట్టుకోలేక రేపల్ల నమ్మబాబు అనే 80 ఏళ్ళ వృద్ధ రిక్షా కార్మికుడు మరణించాడు.

బుడమేరుకు వరద

వేజి మధ్యాహ్నంనుండి అజిత్‌నగర్ ప్రాంతంలో బుడమేరుకు నీరు రావడం ప్రారంభించింది. రాత్రి 8 గంటలనుండి గన్నవరం వెళ్ళేవిమాన మార్గంలో రాకపోకలకు అంతరాయం సంభవించింది. ఏలూరు వెళ్ళే ఆర్. టి. సి బస్సులను. గుడివాడ మీదుగా మళ్ళిస్తున్నట్లు ఆర్. టి. సి వర్గాలు తెలియచేశాయి.

భాస్కరరావు పేటలో చచ్చిన పశువులు

భాస్కరరావుపేట ప్రాంతంలో గాలికి నేలపై పడివున్న విద్యుత్ తీగతగిలి ఒక వంది నిన్న రాత్రినుండి నేటి ఉదయంవరకు అవైరుతో వాటు మందలో తగలడమేగాక అనేక పశువులు ప్రాణాలు కోల్పోయాయి. ఈ దృశ్యం ఆ ప్రాంత ప్రజలను అత్యంతవిచారానికి గురిచేసింది.

ఆ ప్రాంతంలోనే విద్యుద్ఘాతంవల్ల రెండుగేదెలు కూడా చచ్చిపోయాయి. పట్టణంలో పలుచోట్ల పశువులు ఈ విధంగా మరణించిన సంఘటనలున్నాయి.

ఇంటిపై పడ్డ ఇల్లు

భాస్కరరావుపేట ప్రాంతంలో ఒకపాత ఎగిరి ప్రక్కనున్న మరొక ఇంటిపై పడటంతో రెండు యిళ్ళు దాగా దెబ్బతిన్నాయి.

ఏలూరురోడ్, బందరురోడ్‌లలో ఎక్కడ చూచినా మెలికలుతిరిగి పడివున్న ఎలక్ట్రిక్ స్తంభాలు రోడ్డుపై వంగివున్న స్తంభాలు కోళ్లమధ్య రాత్రి 10 గంటల వరకు ఇంకా కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాలేదు. ఈరోజు విజయవాడలో దీపావళి సందడిలేదు.

నష్టపడ్డ పేదప్రజలకు సహాయానికై విజ్ఞప్తి

ఈ సంవత్సరం ఇప్పటికే మూడుసార్లు పేదప్రజలు తమ ఇండ్లను పునర్నిర్మించుకోలేక నానాదాపులూ పడుతున్నారు. కొట్టివారికి తగు సహాయం చేయాల్సిందిగా పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్షనాయకులు శ్రీ తలారి వెంకటరత్నం ఒక ప్రకటనలో నేడు విజ్ఞప్తి చేశారు. గతపరి అలవాటికి సహాయం అందలేదని ఈసారి అలాజరగకుండా అధికారులు జాగ్రత్తపడాలని అయన విజ్ఞప్తిచేశారు.

తిరువూరు తాలూకాలో

తిరువూరు తాలూకాలో పెనుగాలులవల్ల నిన్నటి రోజంతా భీభత్సంగా వుంది. చూరులు ఇండ్లు, పడిపోయినట్లు. కొట్టుకొనిపోయిన ఇండ్ల కప్పులు చూచుటకు, భీకరాలనే దృశ్యాలుగా వున్నాయి. నందలు పడ్డిన పని గాలిదెబ్బకు గురుకావటంవల్ల అత్యంత నష్టం వాటిల్లింది.

నిన్నటి రోజంతా వేలాలు అవరించి నిన్నటి జిల్లాలో సాయం 4 గంటల మంటి ప్రారంభమైన గాలి క్రమక్రమంగా రాత్రి 11 గంటల వేళకు అత్యంత దారుణ పరిస్థితులకు గురులేసింది.

రోడ్డుకు అడ్డంగా చెట్లు చెట్లవలన రహదారులు బంద్ అయినాయి. విద్యుత్ కర్రలు, టెలిగ్రాం, టెలిఫోన్, లైన్లు గాలిదెబ్బవల్ల గాని, చెట్లు కూలుటవలనగాని రెండు మూడు రోజులవరకు పునఃప్రతిష్ఠించబడే స్థితిలో లేకుండా పోయాయి.

వరిసోలలు పండి కోతకు సిద్ధంగావున్న ఈ తరుణంలో ఈ పెనుగాలివల్ల గలిగిన నష్టం అపారమనుకుంటున్నారు.

కోతకు సిద్ధంగావున్నవరిగింజ రాలిపోవటం పాలు కంకి మీదవున్నగింజ చిట్లి నష్టపడటం జరిగింది. కొండంత ఆశతోవున్న రైతాంగం నిద్రహరు లోనై పోయారు. బాగా పెరిగిన కంది కూడా గాలి దెబ్బతిన్నది. తొన్న కర్రలు కూడా నేల కరచుకున్నాయి. యీ సంవత్సరం పెద్దఎత్తున వర్షాలు కురిసాయి గాని యింతటి పెనుగాలి వీచివుండలేదు.

(వి. వి)

ప్రాణాలతో బైటపడ్డ బస్ ప్రయాణీకులు

గుడివాడ ప్రాంతంలో

గుడివాడ, నవంబరు 8

గుడివాడ ప్రాంతంలో తుపాన్ గాలికి రోడ్డు రవాణా పూర్తిగా బంద్ అయింది. అరగంటపాటు గుడివాడ మధ్య కనీసం 50 చెట్లు అయినా కూలిపోయి రోడ్డు కడ్డంగా పడినందున ఎక్కడి మోటార్లు అక్కడే ఆగిపోయాయి.

విజయవాడలోని కనిష్ట నట్టికేవన్స్ ప్రాంతమందు శ్రీ నెల్లి త్రివిక్రమరావు బందరు వెళ్ళి విజయవాడ రావడానికి బస్‌లు లేక గుడివాడ మీదుగా అంగలూరు వద్దకు వచ్చేసరికి బస్సు రెండు వైపు చెట్లు పడి నందున రాత్రి తెల్లవార్లు తుపానులో చిక్కుకొని అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని 12 గంటలు గడిపారు. అయన తన అనుభవాలను ఇంకా ఇంకా తెలిపారు.

"బందరునుండి అంగలూరువరకు పెనుగాలితోడ్రైవరు జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చారు. గాలి తీవ్రతకు బస్ బోల్తాపడిపోతుందా అనిపించింది. అంగలూరుకు రెండు మూడు వర్షాంగులలోకి వచ్చేసరికి చెట్లుకూలి రోడ్డుకు అడ్డంగా పడినందున బస్ ముందుకు నడవలేదు. పిల్లలు, స్త్రీలుకూడాబస్‌లో చాలా ఉన్నారు. సాయంత్రం 5½ గంటల నుండి ఉదయం 5½ వరకు తుపాన్‌లో ఉండిపోయాం. బట్టలుపూర్తిగాతడిసిపోయి కాళ్ళు చేతులు కొంకర్లుపోయాయి. పిల్లలతో తల్లులు తడిసి ముద్దఅయిపోయారు. అంధ శంకతీర్చుకోవడానికి బస్సునుండి దిగిన ఒక ప్రయాణీకుడు పైకుకొచ్చాక పడిపోయాడు. బందరు వైపునుండి గుడివాడ బయలుదేరిన మూడుబస్‌లు జనం రాళ్ళ ప్రతికులమధ్య గడిపాయి.

పెడనలో ఒకరి మరణం

పెడనలో విద్యుత్ తీగతెగి ఒకరు చనిపోయారు. ఆ తీగ మా బస్‌కు చుట్టుకొంది, కొద్దిలో అపాయంతప్పింది. ఉదయం అంగలూరునుండి ఈ ప్రయాణీకులందరూ నడిచి చివరకు గుడివాడ జేరారు.

గుడ్లవల్లేరు పశువులసంత

గుడ్లవల్లేరులో ప్రతీశుక్రవారం పశువుల సంత జరుగుతుంది. తుపాన్ తీవ్రతాలో అనేక పశువులు జిల్లాదెబరయ్యాయి. రోడ్డుపైన అనేక పశువులు మృతిచెందాయి.

విజయవాడ తాలూకా 4 గ్రామాల్లో రు. 1 కోటి నష్టం

జిల్లాకిల్లాలో నిన్న సంభవించిన పెను తుపాను ఫలితంగా. విజయవాడ తాలూకా కంకిపాడు బ్లాకులోని కాడిగూడెం, పోరంకి, పెనమలూరు, వణుకూరు గ్రామాలలో వాణిజ్య పంటలు విపరీతంగా దెబ్బతిని దాదాపు కోటి రూపాయల నష్టం సంభవించినట్లు తెలియవచ్చింది.

400 నుండి 500 ఎకరాలలో అరటితోటలు, సుమారు 500 ఎకరాలలో తెనుకు పసుపు తోటలకు నష్టం వాటిల్లింది. అరటి, అరటితోటలు పూర్తిగా సర్వనాశనమైనవి, ఎకరాకు 10 వుట్లు దిగుబడినిచ్చే పసుపుతోటలు, 4 వుట్లు దిగుబడి విస్తాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇంతటి విపరీతనష్టం ఇటీవల ఎన్నడూ సంభవించలేదు.

గుంటూరులో 78.5 మిల్లీమీటర్ల వర్షం

గుంటూరులో నిన్న 78.5 మిల్లీ మీటర్ల వర్షం పడినట్లు నేటి ఉదయం అధికారులు తెలిపారు.

తుపాన్ తాకిడి వలన విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. నేటి ఉదయంనుంచి ఇళ్ళలోనే నీళ్ళు రావడంలేదు.

పలు ప్రాంతాలకు వెలిపోను, టెలిగ్రాఫ్ సంబంధాలు పూర్తిగా తెగిపోవడంతో పాటు పట్టణంలో 400 టెలిపోస్టు చెడిపోయాయి. అందులో ముఖ్యంగా ఆర్. టి. సి. రైల్వే ఎంక్వయరీస్ టెలిఫోనులు చెడిపోవడంతో ప్రజానీకం చాలాఇబ్బందులకు గురయ్యారు.

తాలూకాలో వరి, నువ్వు, శనగ, కంది పంటలకు అపారంగా నష్టం సంభవించింది.

మంగళగిరి ప్రాంతంలో కూరగాయ తోటలుపాడు

మంగళగిరి, నవంబరు 8

నిన్నటి తుపానువలన మంగళగిరి మండలంలోని పూరి ఇండ్లకప్పులు లేదిపోయినవి. అనేకఇండ్లు పడిపోయినవి.

ప్రయోగోద్యోగుల హౌండ్‌లాయిడ్‌పెంటు నమీపంలో చెట్టునడిసిందువల్ల ఉదయం ట్రాఫిక్ ఆగిపోయింది. చెట్లుమరిపిలలింబ్యాలో ఇరిగి పడినవి. అనేకచెట్లు కరెంటు తీగెలపుడ, స్త్రీ రాడు అన్నారు.

తుపాన్ బీభత్సం

(1 వ పేజీ తరువాయి)

రైలుమార్గం సురక్షితంగా వున్నదనివల్ల పునరుద్ధరింపబడ్డాయని వినీత మధ్య రైల్వే నేడు ప్రకటించింది.

తూర్పు గోదావరి జిల్లాలో

తూర్పుగోదావరిజిల్లాలో తుపానుకు పూరి గుడిసెలు కూలిపోవడంవల్ల వేలాది ప్రజలు నిర్వాసితులయి పోయారు. అనేక వందల పశువులు చచ్చిపోయినట్లు తెలుస్తోంది. వరి, చెరకు, అరటి, కొబ్బరి తోటలు, పూలతోటలు నాశనమైపోయాయి.

దేవాదాయమంత్రి ప్రకటన

తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాల్లో కొబ్బరి, అరటి, చెరకు, నారింజ, బత్తాయి, నిమ్మ తోటలు సర్వనాశనమై పోయినట్లు దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజుగారు పత్రికాముఖంగా చేసిన ప్రకటనలో తెలియజేశారు.

మొత్తం పరిసరాలు అంతా మునిగిపోయిందనీ, సగంపంట నాశనమై పోయిందని భయపడుతున్నట్లు తెలిపారు. ఉభయజిల్లాలలోను రామలింగరాజు పర్యటన చేస్తున్నారు. ముఖ్య మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కూడా పర్యటించవలసిందిగా రామలింగరాజు విజ్ఞప్తి చేశారు.

రివెన్యూమంత్రి ప్రకటన

ఇటీవల కోస్తా జిల్లాలలో తుపానువల్ల సంభవించిన నష్టంపై నేటి సాయంత్రం తాను ముఖ్యమంత్రితో చర్చించినట్లు రివెన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేటి రాత్రి పి. టి. ఐ. కి తెలిపారు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొబ్బరి, చెరకు వగైరా తోటలకు, వరి పంటకు అపారంగా నష్టం సంభవించినట్లు ఆయన తెలిపారు.

ఈనెల 12 నుండి కాని, 13 వ తేదీ నుండి కాని నష్టానికి గురైన జిల్లాల్లో సర్వే చేయడమే రెవిన్యూ మంత్రి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

తుపాను బీభత్సం దృష్ట్యా ముఖ్యమంత్రి ఢిల్లీతో సంప్రతింపులు జరుపుతున్నట్లు నష్టానికి గురైన జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించాలని ఆత్రుతతో వున్నట్లు తిమ్మారెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి సానుభూతి

కోస్తా ఆంధ్ర జిల్లాలలో తుపాను బీభత్సానికి గురైన ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సానుభూతి ప్రకటించారు.

గత మేనెలలో తుపానువల్ల కోస్తా ఆంధ్ర జిల్లాలలో సంభవించిన విపరీతమైన నష్టం నుండి యింకా కోలుకోకుండానే, అక్టోబరులో సంభవించిన అతి వృష్టివల్ల గణనీయమైన నష్టం సంభవించిందనీ, గత ఆరు మాసాల్లో యిప్పటికి మూడవసారి కోస్తా జిల్లాల ప్రజలు మరొక ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవలసి వచ్చిందనీ ఆ ప్రకటనలో ముఖ్యమంత్రి తెలిపారు.

తుపాను నష్టానికి సంబంధించిన జిల్లాల వారీ నివేదికలు సంపరలనిందిగా కోస్తా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు పంపినట్లు ఆయన తెలిపారు. అతి తీవ్రంగా నష్టానికి గురైన తూర్పు గోదావరి జిల్లాలో దేవాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు, మేకపాటి ఇరిగేషను మంత్రి శ్రీ యస్. నిజలింగప్ప పర్యటన చేస్తున్నారు. ముఖ్య మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కూడా పర్యటించవలసిందిగా రామలింగరాజు విజ్ఞప్తి చేశారు.

రివెన్యూమంత్రి ప్రకటన

ఇటీవల కోస్తా జిల్లాలలో తుపానువల్ల సంభవించిన నష్టంపై నేటి సాయంత్రం తాను ముఖ్యమంత్రితో చర్చించినట్లు రివెన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేటి రాత్రి పి. టి. ఐ. కి తెలిపారు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొబ్బరి, చెరకు వగైరా తోటలకు, వరి పంటకు అపారంగా నష్టం సంభవించినట్లు ఆయన తెలిపారు.

ఈనెల 12 నుండి కాని, 13 వ తేదీ నుండి కాని నష్టానికి గురైన జిల్లాల్లో సర్వే చేయడమే రెవిన్యూ మంత్రి కార్యక్రమం చేపట్టినట్లు తిమ్మారెడ్డి తెలిపారు.

కేరళ యూత్ కాంగ్రెస్‌సభలో వాకౌట్

కొచ్చిన్, నవంబరు 10

కాంగ్రెసు సంక్షోభాన్నిగూర్చి చర్చించడానికి పిల్లు యిర్కడ ప్రదేశ్ యువజనకాంగ్రెసు జరిపిన సర్వసభ్య సమావేశం నుండి ఎర్నాకుళం, కోటాయం జిల్లాలకు చెందిన 5 గురు జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రతినిధులు వాకౌట్ చేశారు.

అధికార త్రిమ్మానంపల యువజనకాంగ్రెసు కార్యకర్తల్ని రెండుగా చీల్చగల ఆదేశాలున్నందువల్ల త్రిమ్మానానికి వ్యతిరేకంగా వాకౌట్ చేశామని వారన్నారు.

ప్రస్తుత కాంగ్రెసుపార్టీ సంక్షోభంలో కేరళ యువజన కాంగ్రెసు సభ్యులు ప్రధాని వర్గాన్ని బలపరచాలనే విధంగా త్రిమ్మానంలో కోరటం జరిగింది.

వ్యతిరేకవారిని సమావేశానికి అనుమతించలేదు.

నవంబరు 16 వ తేదీ కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం యీ విషయమై చర్చించనుండగా యువజన కాంగ్రెసు ఏకపక్షమైన అభిప్రాయాన్ని సూచించడం సముచితం కాదని వాకౌట్ చేసిన 5 గురు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

యువజనకాంగ్రెస్ విజ్ఞప్తినామక్రమం, ప్రదేశ్ కాంగ్రెస్ త్రిమ్మానం ప్రకారం ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీ పని చేయవలసి వుంది.

తమిళనాడులోని మయూరంలో వేలాది ప్రజలు ఫ్లూతో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది.

కేరళలో 6 నెలల లోపుగా అటవీ భూముల పంపిణీ

రివెన్యూ మంత్రి శ్రీ జాకబ్ వెల్లడి

కోట్టాయం, నవంబరు 8

భూమిలేనిపేదరైతులు మిగులుగానున్న అటవీ భూములను పంపిణీచేసే కార్యక్రమం, పట్టాల పంపిణీ కార్యక్రమం 6 నెలలోపుగా పూర్తవుతుందని కేరళ రెవెన్యూమంత్రి శ్రీ కె. టి. జాకబ్ (క్రమ్యూనిస్టు) నేడిక్కడ పత్రికావిలేకరులతో అన్నారు.

ఈకార్యక్రమాన్ని సాధ్యమైనంతత్వరలో పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని దీనికి సంబంధించిన వ్యవహారాలను త్వరితం చేయడానికి అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

అటవీ భూములు వాస్తవంగా ఏ మేరకు ఉన్నాయో లెక్కలు లభ్యం కాకపోయినప్పటికి 40 వేల ఎకరాలపైగా అటవీ భూములను పంపిణీ చేయడం జరుగుతుంది. అందులో 50 శాతం భూములను హరిజనులకు పంచుతారు. అడవులు లేని ఆలెప్పీలాంటి జిల్లాలలోని భూములేని ప్రజలకు కొంత శాతం భూములను పంచడం జరుగుతుందని ఆయన అన్నారు.

పట్టాలు యిచ్చే కార్యక్రమంలోనూ, పంపిణీలోని రాజకీయ లేమి ఉండబోదని శ్రీ జాకబ్ తెలిపారు.

ధనికుల చేతుల్లోఉన్న బంజరు భూముల స్వాధీనానికి చర్యలు

విస్తృతంగానున్న ప్రభుత్వ బంజరు భూములు వివిధ రకాల ప్రజల ఆక్రమణలో నున్నాయి. అందులో ధనికుల స్వాధీనంలో పెద్దఎత్తున్న బంజరు భూములున్నాయి. ఈ భూములను ధనికులనుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేస్తుందని ఆయన చెప్పారు.

మిగులు భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటామని మార్క్సిస్టు పార్టీ చేసిన బెదరింపులను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలను ప్రభుత్వం కాపాడుతుందని; ఆదివాసీల్ని నెలకొనమనీ బోధ పరిచారు.

ఇంతకుముందు ప్రభుత్వంయిచ్చిన పట్టాలను సూచనప్రభుత్వం రద్దుచేయబోదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంతకుముందు ప్రభుత్వం అనుసరించిన పద్ధతులపై అభిప్రాయసేకరణ వున్నట్లే భూములు లభించిన పేదవారికి కేటాయించనని అన్నారు.

లోగడ మార్క్సిస్టుపార్టీ ఏర్పాటుచేసిన ప్రజాకమిటీలను పునర్నిర్మిస్తారా? అని ప్రశ్నించగా ఆకమిటీల కార్యకలాపాలను పునర్నిర్మించడం జరుగుతుందని, అవసరమైతే ఆకమిటీలలోకి అవసరంగా సభ్యులను చేర్చుకోవచ్చునని జాకబ్ అన్నారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి మొత్తంమీద సంతృప్తికరంగా ఉన్నదనీ, రాష్ట్రానికి కిలోకు 50 పైసల చొప్పున 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా తెస్తానని అన్నారు.

రాష్ట్రంలో ధాన్య సేకరణ గరిష్ట స్థాయికి చేరిందనే అధికారుల అభిప్రాయంతో తాను పూర్తిగా ఏకీభవించలేదని, ఇంకా కొంత ధాన్యసేకరణ జరపాల్సి వుందని భావిస్తున్నానని అన్నారు.

పోలీసు విధానంపై శ్రీ కోయా ప్రకటన

పట్టాలను న్యాయసమ్మతంగానూ, విస్పష్టంగానూ అమలుజరపడం పోలీసుశాఖ విధి అని, ఈ విధానం నుంచి ఐదు పార్టీల బహిష్కరణ ప్రభుత్వం చేపట్టాలని కేరళ హోం మంత్రి శ్రీ మహ్మద్ కోయా నేడిక్కడ చెప్పారు.

పోలీసుశాఖ రోజువారీ పనిలో రాజకీయ నాయకుల జోక్యం చేసుకోకూడదని చెప్పారు.

మార్క్సిస్టుల బెదిరింపులు ప్రజలను తప్పనిసరిగా పట్టించలేవని చెప్పారు.

పంచాయితీ రాజ్ బిల్లు

వచ్చే శాసనసభా సమావేశంలో పంచాయితీ రాజ్ బిల్లును తీసుకవస్తాము. బిల్లును చిన్న చిన్న సవరణలున్నప్పటికి, బిల్లు ప్రాథమిక స్వరూపం మారబోదని కేరళ ఎంప్లాయిస్ మంత్రి శ్రీ అయ్యప్పదేవకుట్టినాయర్ నేడిక్కడ పత్రికావిలేకరులతో అన్నారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం వచ్చే జనవరిలో ఎన్నికలు జరుగుతాయని చెప్పారు.

రు. 1 కోటి మత్స్యపరిశ్రమ బ్యూరోల్ని చేపట్టేవిషయాన్ని పరిశీలిస్తున్నామని ఆ పథకం ఎత్తాన్ని కేంద్రానికి సమర్పించామని తెలిపారు.

భారత్ - పాకిస్తాన్‌లకు ఆయుధాలపై ఆంక్ష రద్దు

—అమెరికా ప్రతినిధులసభ కమిటీ సిఫారసు

న్యూయార్క్, నవంబరు 9

భారత, పాకిస్తాన్‌లకు ఆయుధాల అమ్మకంపై గల ఆంక్షలను తొలగించి, రెండు దేశాలకు ఆయుధాలు సరఫరా చేసే విషయమై పునఃపరిశీలన జరపాలని అమెరికా ప్రతినిధుల సభ విదేశీ వ్యవహారాల కమిటీ సిఫారసు చేసింది.

విదేశీ సాయానికి గాను 1.8 మిలియన్ డాలర్ల మొత్తాన్ని మంజూరు చేయడానికి సమ్మతిస్తూ ఈ కమిటీపై సిఫారసుచేసింది.

భారత, పాకిస్తాన్‌లు రెండింటికి ఆయుధాలు అమ్మడానికి అమెరికా సమ్మతించినా, దాని వల్ల హింసకు ప్రయోజనం పొందేది పాకిస్తానేనని పి.టి.ఐ. ఎలక్ట్రానిక్స్ తెలియజేస్తున్నది.

అయితే ఈ విషయమై అమెరికా ప్రభుత్వంపెద్ద ఆత్రుత కనబర్చలేదు.

తూ. పాకిస్తాన్‌లో కలరావ్యాధి పోకి 1000 మంది మృతి

ఢాకా, నవంబరు 8

తూర్పు పాకిస్తాన్‌లో కలరా కారణంగా గత 8 వారాల్లో 1000 మంది చనిపోయారు.

ఈ ప్రాంతంలో కలరావ్యాధి తీవ్రంగా వున్నది.

సిండికేటు కార్యవర్గ సమావేశం వ్యవధి కుదింపు

నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8

సిండికేట్ యూత్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశం ఈ నెల 13 వ తేదీనుండి 11 వ తేదీకి మార్చబడింది.

కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశం ఈ నెల 18 నుండి 13 వ తేదీకి మార్చబడంవల్ల ఈ మార్పు జరిగిందని ప్రకటించబడింది.

కార్యవర్గ సమావేశంలో ప్రధాని సంజాయిషీ నోటీసును పరిశీలించటం జరుగుతుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేటి రాత్రి పత్రికల వారికి చెప్పారు. సమావేశానికి ముందుగా ఎటువంటి చర్యకూడా తీసుకోనని ఆయన అన్నారు.

కాంగ్రెస్ విచ్ఛిన్నానికి తాను జవాబుదారికాదట

కాంగ్రెస్ విచ్ఛిన్నానికి నేను జవాబుదారీ కాదుని శ్రీ నిజలింగప్ప అన్నారు. పార్టీలో ప్రజాస్వామ్య పద్ధతులకు ప్రాధాన్యత యిస్తున్నానని అంటున్నప్పటికి ఎన్నికలయినంతరం స్థాయి నుండి జరగాలని అంటున్నానని ఆయన అన్నారు.

కొద్ది సంఖ్యలోవున్న ప్రజలను గుప్పెట్లో పెట్టుకోవడం నుంచి బయటపడి ఉద్దేశంలో ప్రధాని వి. వి. గి. స్థాయినుండి మొత్తమే ఎన్నికలు జరగాలని కోరుతున్నారా? ఈ విషయాన్ని నేను తెలుసుకో గోరుచున్నాను అని శ్రీ నిజలింగప్ప ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

సోషలిస్టు విధానాల అమలుకు కొత్త పద్ధతులు తీసుకోవలసిన అవసరమున్నదని ప్రధాని పత్రికా సమావేశంలో తెలిపిన విషయాలను ప్రస్తావిస్తూ ఇందునిమిత్తం కేవలం తీర్మానాలు ఆమోదించటంగానీ లేదా బ్యాంకుల జాతీయం మాదిరి పద్ధతులు తీసుకోవటంగానీ సరిపోవని అన్నారు.

బ్యాంకుల విషయం రైతులకు, పన్నులకు అదే విధంగా చూడాలని ఇవి తన చేతిలో లేవనీ అయినప్పటికి మైసూరు రాష్ట్రంలో కొంత చేశామని చెప్పుకున్నారు.

యువకులను ప్రోత్సహించే ఉద్దేశంతో హర్యానాలోనూ మైసూరులోనూ యువకులైన ముఖ్యమంత్రుల నియామకం నా ప్రమేయంతోనే జరిగిందని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కార్యవర్గ సమావేశానికి హాజరు కావలసిందిగా తొంగిందపట్ల ముగ్గురు సభ్యులకు ఆహ్వానాలు పంపుకామని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కాంగ్రెస్‌లో ఏర్పడ్డ ప్రస్తుత సంక్షోభం సభ్యులమధ్య సంభవించిన పర్యవసానమని శ్రీ నిజలింగప్ప అభిప్రాయపడ్డారు.

ప్రధానమంత్రి పర్యటనలో రాజీ ఒప్పందాలు జరుగుతున్నవనేదుకు శ్రీయుతులు మొరార్జీ కామరాజ్ అనుమతించటంలేదనే వార్తపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా ఆలా అనటం మొరార్జీ, కామరాజ్‌లకు అన్యాయం చేసినట్లేనని అన్నారు.

ఒకరు చెప్పినట్లు నడుచుకోవటానికి నేను దాసుడను కాదు అన్నారు. శ్రీయుతులు మొరార్జీ, కామరాజ్‌ల "సోషలిస్టు" విధానాలను సమర్థించారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. నిర్వహణకు కొత్త అధ్యక్షులు

—శ్రీ గోవిందమీనన్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 8

ఢిల్లీలో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప హాజరుకాని పక్షంలో సదాకార్యక్రమాల నిర్వహణకు ఎ. ఐ. సి. సి. ఒక అధ్యక్షుణ్ని ఎన్నుకుంటుందని కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు యిక్కడ పత్రికావిలేకరులకు చెప్పారు.

ఈ విధంగా ఎన్నికైన అధ్యక్షుడు పార్టీ నిబంధనావళి ప్రకారం పార్టీ అధ్యక్షుడు అవుతారనీ, వచ్చే డిసెంబరు 21 వ శ్రీ నిజలింగప్ప పదవికాలం ముగిసుతానే కొత్త అధ్యక్షుడు పదవిని చేపడుతారని అన్నారు.

1969 జూలై 11వ తేదీ తరువాత ప్రస్తుత కాంగ్రెసు కార్యవర్గం కొనసాగేందుకు న్యాయ రీత్యా హక్కులేదని శ్రీ మీనన్ స్పష్టపరిచారు.

ఇదేకాకుండా కార్యవర్గానికి ఎన్నికైన సభ్యులు 10 మంది పురుషులని తెలుపుతూ ఎ. ఐ. సి. సి. ఒక పరిపత్రం అందించిందనీ అది మొదటనే అమలులోకి వచ్చినప్పటికి తదనుగుణంగా తదుపరి దర్శనం తీసుకోవటంతో అధ్యక్షుడు నివసిస్తానని ఆయన వివరించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి ఒక నియంతనని పునః ఆయనకు వెళ్ళిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు త్వరగా ఢిల్లీలోనూ వారి అభిప్రాయం వెలువరించవలసిందిగా కోరగా అలా అటం మొరార్జీ, కామరాజ్‌లను అన్యాయం చేసి నట్లేనని అన్నారు.

ఒకరు చెప్పినట్లు నడుచుకోవటానికి నేను దాసుడను కాదు అన్నారు. శ్రీయుతులు మొరార్జీ, కామరాజ్‌ల "సోషలిస్టు" విధానాలను సమర్థించారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. వ్యతిరేక ప్రచారం

న్యూఢిల్లీ, నవంబరు 8

ఢిల్లీలో ఈ నెల 22, 23 వ ప్రధాని వర్గీయులు జరుపుతున్న ఎ. ఐ. సి. సి. కి. పోటీ కాదనని పేర్కొంటూ "సీనియర్ కాంగ్రెసు నాయకులు" త్వరలోనే ప్రచారాన్ని ప్రారంభిస్తారని తెలియవచ్చింది.

ఈ "ఇన్‌డ్యూస్‌కి" సంబంధించిన వివరాలను నేను శ్రీ నిజలింగప్ప యింట్లో జరిగిన సమావేశంలో చర్చించాము.

సమావేశంలో శ్రీయుతులు మొరార్జీ దేశాయి, శ్రీయుతులు మోహన్‌లాల్ గౌతమ్, సాధిక్ అలీ, ఎస్. ఎస్. ఎస్. ఎస్ ఎస్. దిగ్విజయ నారాయణ సింగ్ పాల్గొన్నారు.

బొంబాయి రేవు పైలెట్లు సమ్మె

బొంబాయి, నవంబరు 9

పైలెట్లు, డాక్‌హాండ్లు గత నాలుగు రోజులుగా సమ

మార్క్సిస్టుపార్టీ నాయకత్వ పోరపాటు విధానాలు

పునరాలోచించి మంత్రివర్గానికి తోడ్పాటు యివ్వవలసిందిగా మార్క్సిస్టు శాసనసభ్యులకు కేరళ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

కోజికోడ్, నవంబరు 10

కేరళలో ఐక్యసంఘటన విచ్ఛిన్నంకావడానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, మార్క్సిస్టుపార్టీయే మొత్తం బాధ్యతవహించాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నిన్న యిక్కడ స్పష్టంచేశారు. మార్క్సిస్టుపార్టి నాయకత్వ పొరపాటు విధానాలను పునరాలోచించి నూతన మంత్రివర్గానికి తోడ్పాటు యివ్వవలసిందిగా మార్క్సిస్టు శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

మూడు రోజులపాటు జరిగిన యువజన సమాజ్ మహాసభ ముగింపు సందర్భంగా ఏర్పాటుచేయబడిన బహిరంగసభలో శ్రీ అచ్యుతమీనన్ ప్రసంగిస్తూ ఐక్య సంఘటన అంగీకృత కార్యక్రమాలను నంబూద్రిపాద్ అమలుపరచలేదని విమర్శించారు.

"ఈ కార్యక్రమాలు అమలుపరచడానికి బదులుగా యితర పార్టీలపై పెత్తందారీతనాన్ని రుద్దాలని వారు వాంఛించారు." అని శ్రీ అచ్యుతమీనన్ అన్నారు.

ఐక్యసంఘటన అంటే తామేనని తమ కార్యక్రమాలను ప్రశ్నించేవి మార్క్సిస్టు వ్యతిరేక సంఘటన పార్టీలని, కాంగ్రెసు అనుకూల సంఘటనలని మార్క్సిస్టుపార్టీ పొరపాటుగా అభిప్రాయ పడిందని యీ అభిప్రాయాన్ని ఆ పార్టీ పెత్తందారీతనాన్నుండి అర్థం చేసుకోవచ్చునని ఆయన చెప్పారు.

"పాత ఐక్యసంఘటన కార్యక్రమాల నన్నింటినీ అమలుపరచని నూతన ప్రభుత్వాన్ని మరింత విస్తృత ప్రాతిపదిక గల ప్రభుత్వంగా తయారు చేయడమే మా అభిప్రాయం" అని ఆయన స్పష్టం చేశారు.

ఐక్యసంఘటన విధానాలు అమలు పరచే పనంలో నూతన మంత్రివర్గం పట్ల తమ వైఖరి యేలా వుంటుందో నంబూద్రిపాద్ తన రాష్ట్ర వ్యాపిత పర్యటనలో యెక్కడా ప్రస్తావించలేదని శ్రీ అచ్యుతమీనన్ అన్నారు

"ఈ ప్రత్యేక అంశంపై మీ అభిప్రాయ మేమిటో మేము తెలుసుకోగోరుతున్నాం" అని అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"వదంతులలో వచ్చినవార్తలను విశ్వసించే అవసరమే. మార్క్సిస్టుపార్టీ నూతన మంత్రివర్గాన్ని నిరాశా పూర్వకంగా వ్యతిరేకిస్తుందని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు. ఇది చాలా తప్పుడు వైఖరి. వ్యక్తులు, పార్టీల ప్రాతిపదికమీద గాక సమస్యల ప్రాతిపదికపై ఎవరి వైఖరి అయినా వుండాలి.

ప్రజలకు యేదోకొంత చేశారన్నది కాదు సమస్య. వాస్తవంగా ప్రజలకు యేమి చేస్తున్నారో అన్నదే అసలు విషయం.

వ్యవసాయదారులకు కుడ విముక్తికి, గ్రేడ్ యూనియన్లను తప్పనిసరిగా గుర్తించడానికి వీలుగా ఆర్డినెన్సులు జారీ చేయడానికి అనుమతి యివ్వవలసిందిగా నూతన ప్రభుత్వం కేంద్రానికి అప్పుడే వ్రాసింది.

ఇవి పెద్ద పనికార్యాలని మేము చెప్పం. ఇవి చాలా చిన్నవి. సుప్రైరెండు మాసాలలో మార్క్సిస్టుల నాయకత్వాన వున్న ఐక్యసంఘటన మంత్రివర్గం వీటిని చేయలేక పోయింది.

"మనం యెన్ని సంవత్సరాలు, ఎన్ని నెలలు పరిపాలించామన్నది కాదు అసలు విషయం, మనం ఎలా పరిపాలించామన్నదే అసలు విషయం.

కాంగ్రెసు సాయం లేకుండా మార్క్సిస్టు పార్టీ నా మంత్రివర్గాన్ని హర్షధ్వానాలేమీ లేవు. రాష్ట్ర శాసనసభలో మాపై అవిశ్వాసతీర్మానం ఆమోదింపబడితే మేము సంతోషంగా నిష్క్రమించగలం. మాకు మెజారిటీ లేదని శ్రీ నంబూద్రిపాద్, ఆయన పార్టీ అభిప్రాయపడితే మామీద వారు అవిశ్వాస తీర్మానం తేవచ్చుకదా."

మార్క్సిస్టు శాసన సభ్యులకు విజ్ఞప్తి

మార్క్సిస్టు శాసన సభ్యులందరూ తమ నాయకత్వ పొరపాటు విధానాలను పునరాలోచించి మంత్రివర్గానికి తోడ్పాటు యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

యస్. యస్. పి. శాసనసభ్యులు కొంత మందితోనూ, ఇండిపెండెంటు శాసనసభ్యులు కొంతమందితోనూ పునరాలోచన ప్రారంభం అయింది. నిర్దిష్టకాలంలో కార్యక్రమాన్ని అమలుపరచే అన్ని కాంగ్రెసేతర పార్టీలకు తోడ్పాటు యివ్వాలన్నదే మాదిరి యస్. యస్. పి. విధానం. యస్. యస్. పి. నాయకత్వం తమ వైఖరిని పునరాలోచించి మంత్రివర్గ కార్యక్రమాలను విధానాలను బలపరచగలరని నేను విశ్వాసంతో వున్నాను.

ప్రజాశ్రేయస్సును దేశమంతటి కేరళలో విస్తృతమైన, ప్రగతిశీల ఐక్య సంఘటన ఏర్పాటు చేయగలదు.

నినాదాల ద్వారా విప్లవం సిద్ధించదు

శ్రీ టి. టి. జాకబ్ ఉద్ఘాటన

కాకినాడ, నవంబరు 9

విప్లవం కేవలం నినాదాల ద్వారా సిద్ధించదని నిర్మాణాత్మకమైన దృక్పథం ద్వారానే సిద్ధిస్తుందనీ, ఐక్యసంఘటన ప్రభుత్వంలో ఏ విధంగా మెలాలో మార్క్సిస్టులు నేర్చుకోవలసి వుందని కేరళ రెవిన్యూ మంత్రి శ్రీ టి. టి. జాకబ్ నేడు హెచ్చరించారు.

రాష్ట్ర యువజన సమాజ్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ జాకబ్, నిర్మాణాత్మక కృషిద్వారా ప్రజలకు సేవచేయమని యువజనులకు విజ్ఞప్తి చేశారు.

సమాజ్‌లో గల అవినీతి నిర్మూలించ దలచారంటే యువజనులు తమకు తాముగా కృషిచేయాలని కేరళ హోంమంత్రి శ్రీ సిహెచ్. మహమ్మద్ కోయా తనసందర్భంగా మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

పరిపాలనా యంత్రాంగాన్ని చక్కదిద్ది, అధికారవికేంద్రీకరణ చేయాలని శ్రీ కోయా అన్నారు, మనయాత్ర దాకు పరిపాలనలో ఉపయోగించడంద్వారా ప్రజాజీవితంలోగల అందగొందితనాన్ని చాలవరకు నిర్మూలించవచ్చునని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో అల్లకల్లోలం గనక సృష్టించాలని ఎవరైన భావిస్తే, ప్రభుత్వం పూనుకొనజాలదని, వారిని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని విద్యార్థులసమావేశం త్యాగశీలిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రజలకు న్యాయసమ్మతమైన పరిపాలన కల్గించడమే నూతన ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షులు శ్రీ తంగల్ చెప్పారు.

కేరళ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమ్మె వాయిదా

కొచ్చిన్, నవంబరు 10

కేరళ ప్రభుత్వ ఆస్పత్రుల ఉద్యోగుల సంఘం నేటినుండి ప్రారంభించదలచిన సామూహిక సత్యాగ్రహాన్ని వాయిదా వేసినట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నిన్న ప్రకటించారు. తమ డిమాండ్లను బాధపడుతూ నేటినుండి రాష్ట్ర సచివాలయం యెదుట మూడు రోజులపాటు సామూహిక సత్యాగ్రహం చేయాలని మొదట యీ సంఘం నిర్ణయించింది

తమ డిమాండ్లను వివరిస్తూ నూతన ప్రభుత్వానికి ఒక మెమొరాండాన్ని అందజేయాలని ఉద్యోగుల సంఘం నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు.

SOVIET UNION

Illustrated Monthly

No. 1. 1970

SUBSCRIBE AND READ

Special issue being published to commemorate the birth centenary of V. I. Lenin, the founder of Soviet state.

Contributing in this special issue are the prominent social and political workers of the Soviet Union, scientists, historians and writers. The editorial board has obtained authentic photographs from the state archives which depict the life and activities of the great leader.

This will be an enlarged issue. There will be a coloured supplement which will include a portrait of Lenin and reproduction of the paintings.

One of the main attraction of this special issue is the inclusion of a number of authentic photographs depicting Lenin's life and activities.

This special issue will also contain articles elaborating Leninist thoughts about the friendship among nations and the practical application of these ideas by the first workers' and peasants' Government.

There will be other interesting articles for readers Like "Science and Socialist Society" Characterisation of Lenin On Stage and Screen" From Lenin's Mail Bag". Lastly, the issue will contain reportage about the places connected with this great statesman, thinker and leader of the toiling masses and how they look today.

In short, this special issue of the SOVIET UNION will virtually be a popular, factual, illustrated and concise encyclopaedia of the Soviet land, founded under the leadership of Lenin.

Subscription Rates:

One year Rs. 7-00 Two year Rs. 11-00

Three year Rs. 14-00 Single Copy Rs. 0-75

VISALAANDHRA PUBLISHING HOUSE,

Eluru Road Centre, VIJAYAWADA.

VISALAANDHRA BOOK HOUSE,

Sultan Bazar, HYDERABAD.

ADMARK

ఇజ్రాయిల్‌స్థావరాలపై పాలస్తీనా విముక్తి దళాల దాడులు

అమ్మాన్, నవంబర్ 10

జోర్డాన్ లోయలోని ఇజ్రాయిల్ స్థావరాలపై గత రాత్రి పాలస్తీనా దళాలు దాడి చేసినట్లు పాలస్తీనా విముక్తి దళాల అధికారి నిన్న తెలియజేశారు.

ఒక ఇజ్రాయిల్ సైనిక శకటానికి అరబ్ సైన్యాలు నిప్పు పెట్టాయని ఆ శకటంలోని వారంతా చనిపోవడమో, గాయపడడమో జరిగిందని ఒక సైనిక ప్రతినిధి తెలియజేశారు.

రెండు ఇజ్రాయిల్ స్థావరాలపై అరబ్ దళాలు పిరంగిదాడులు జరిపాయని పాలస్తీనా జాతీయ విముక్తిదళం ప్రకటించింది.

కిబుట్జ్ ఇర్దేన్ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు చెందిన అనేక వాహనాలు, ఒక విద్యుత్ శక్తి కేంద్రం నాశనమయ్యాయని ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఈజిప్టు నౌకాదళాలకు చెందిన రెండు డిస్ట్రాయర్లు, గతరాత్రి ఉత్తర సినాయ్ ప్రాంతంలో, ఇజ్రాయిల్‌కు చెందిన మూడు నౌకలపై పిరంగిదాడి కురిపించాయి. కాని ఏ నౌకా దెబ్బతినలేదని ఇజ్రాయిల్ కర్నల్ నిన్న రెడియోలో తెలియజేశారు.

ఈజిప్టు డిస్ట్రాయర్లపైనే ఇజ్రాయిల్ నౌకలు దాడిచేశాయని ఆయన తెలియజేశారు.

పశ్చిమసినాయి ఏర్పరితిలో ఎత్తిచ్చబడిన ఏర్పడిందని, పరిస్థితి అంతకంటేకూడా దిగజారిపోతోందని ప్రెసిడెంట్ టిటో అల్జీర్స్‌లో నిన్న తెలియజేశారు.

అల్జీర్స్‌లో ప్రెసిడెంట్ టిటో నాలుగు రోజులపాటు అధికార పర్యటన జరిపారు.

బిరోహిలో కమ్యూనిస్టు నాయకుని గృహంపై మార్క్సిస్టులదాడి

క్రిష్ణనగర్, నవంబరు 10

బిరోహిలో కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ప్రమోద్‌రాయ్ గృహంపై దాదాపు 100 మంది మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు నిన్న దాడిచేసి, ఆయన్ను తీవ్రంగాకొట్టి, గృహాన్ని ధ్వంసం చేశారు. శ్రీ రాయ్‌ను ఆస్పత్రికి చేర్చారు.

ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి వారినివెనక గొట్టేందుకు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు.

కేరళ మార్క్సిస్టు మంత్రుల అవినీతి ఆరోపణల విచారణ

రాష్ట్ర న్యాయశాఖ సలహా మేరకు జరుగుతుందని శ్రీ అచ్యుతమీనన్

కొచ్చిన్, నవంబరు 10

శ్రీ నంబూద్రిపాద్ మంత్రివర్గంలోని ముగ్గురు మార్క్సిస్టు మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలని కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదించిన తీర్మానానికి సంబంధించి రాజ్యాంగపరమైన పరిస్థితిని రాష్ట్రన్యాయశాఖ పరిశీలిస్తున్నదనీ, న్యాయశాఖ సలహా మేరకు యీ విషయంపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ మొన్న యిక్కడ చెప్పారు.

ఎర్నాకులం ప్రెస్ క్లబ్‌లో పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

నూతన మంత్రివర్గం, నూతన విధానాన్ని వివరించవలసిన అవసరం లేదని అన్నారు.

1967 సార్వత్రిక ఎన్నికలలో ఐక్య సంఘటన ప్రణాళముందు వుంచిన కనీస కార్యక్రమం క్రింద సాంఘిక సంక్షేమ చర్యలు తీసుకోవడంలో మొక్కుబడిగా అవసరమయితే స్వల్పమైన చేర్పులు, మార్పులతో పూర్వపు ఐక్యసంఘటన ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు అమలు పరచడానికి ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకొంటుందని అన్నారు.

మెజారిటి

9 మంది కాంగ్రెసు సభ్యుల తోడ్పాటు లేకుండానే కేరళ శాసనసభలో తమకు కావలసిన మెజారిటీ వున్నదని ఆయన చెప్పారు.

ఏపార్టీ శాసనసభ్యులయినా అనవసరమైన వత్తిడి లేదనీ, మార్క్సిస్టుపార్టీవారు ఆరోపించినట్లుగా అలా చేయాలని గూడా అనుకోవడం లేదని అన్నారు.

ఐక్య సంఘటనలో కేరళ తిరుగుబాటు కాంగ్రెసుకు స్థానం యివ్వడం, అలాగే ప్రభుత్వంలో వారికి ప్రాతినిధ్యం యివ్వడం సబబేనని శ్రీ అచ్యుతమీనన్ అన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకు కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ రైతుల పార్టీ అదీ పేద రైతులనీ, అందులో కొద్దిమంది గ్రామీణ ధనిక రైతు దుండగవచ్చునని అన్నారు.

1967 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా 7 పార్టీల ఐక్యసంఘటనలోనికి రావలసిందిగా కేరళ తిరుగుబాటు కాంగ్రెస్‌ను అహ్వానించామనీ, అన్నారు. ఆ ఐక్యసంఘటన ప్రధానంగా కాంగ్రెసు వ్యతిరేక ఐక్యసంఘటన అని అన్నారు.

ఐక్యసంఘటన కనీస కార్యక్రమాన్ని అంగీకరించి, పనిచేయడానికి నిష్ఠగల అయి నంతవరకు కేరళ తిరుగుబాటు కాంగ్రెసు ఐక్యసంఘటనలో చేర్చుకోవాలన్న నిర్ణయంలో పొరపాటు యేమీలేదని అన్నారు,

ఐ. యస్. పి కమ్యూనిస్టు మంత్రులపై వచ్చిన అరోపణలను విచారణ జరిపిస్తామని అన్నారు.

కేంద్రంపై ఆందోళన

దేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు దృష్ట్యా, కేంద్రంనుండి కేరళకు రావలసిన వాటాను చెల్లించడానికి దానిమీద ఆందోళన చేయవలసిన అవసరం వుందని తాను భావిస్తున్నానని శ్రీ అచ్యుతమీనన్ అన్నారు.

ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన వైఖరి తీసుకొన్నదనీ అనేక రాష్ట్రాలలోని కాంగ్రేసేతర ప్రభుత్వాలతో సంయుక్త, సహకారదానగాహన ప్రాతిపదికమీద కేంద్ర, రాష్ట్ర సంబంధాలు అభివృద్ధి చేసుకోవాలని ఆమె బహిరంగంగా చెప్పారని అన్నారు.

ఆరుమూసాల్లో శాసనసభ పోటీ

ఆరుమూసాల్లో రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తామని త్రిచూర్ ఎత్రికా గోష్ఠిలో శ్రీ అచ్యుతమీనన్ చెప్పారు.

ప్రస్తుత మంత్రివర్గంలో మరొక సర్దుబాటు చేసుకొంటారని రాష్ట్ర కమ్యూనిస్టు సహచర కార్యదర్శి శ్రీ కుమారన్ యిచ్చిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

నంబూద్రిపాద్ ఆదుర్ద

తిరువనంతపురం, నవంబరు 8

శాసనసభలో మెజారిటీ వుండని లేనంత వరకు అధికారంలో వుండడానికి నూతన మంత్రివర్గానికి నైతిక లేదా న్యాయశాస్త్రపర హక్కు లేదని మాజీ ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ మొన్న యిక్కడ బహిరంగసభలో చెప్పారు.

వెంటనే కేరళ శాసనసభను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం

పోలవరం, నవంబరు 10

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరంలో ఆల్ట్ బరు 24 న నాయీ బ్రాహ్మణ సంఘ ఎన్నికలు జరిగాయి.

శ్రీ అయినా కనకం అధ్యక్షులుగా, సబ్బాల కామేశ్వరరావు కార్యదర్శిగా మరో నలుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

15 పండుగ సెలవలు యివ్వాలని డిమాండ్

హిందుస్థాన్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్‌చే

మోతుగూడెం, నవంబరు 10

లోవరు సీలేరు ప్రాజెక్టులోని హిందుస్థాన్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కార్మిక వర్గం ఆక్టోబరు 24 వ తేదీన సమావేశం మేనేజిమెంటును యీ క్రింది కోర్కెలు వారం రోజుల వరకింద గడువుగా తీర్మానించింది.

టన్నెల్స్‌లో పనిచేసే కార్మికులందరికీ 15 రోజులు పండగ సెలవలు. 8 రోజులు కాజువల్ సెలవులు యివ్వాలి.

పని 15 రోజులకు ఒకసారి యిచ్చేపద్ధతిలోకాదుగా, ఓవర్‌టైము వేతనం చట్టబద్ధంగా యివ్వాలి.

రెండు సంవత్సరాలు సర్వీసువున్న రోజువారీ కార్మికులందరినీ నెలవారీ కార్మికులుగా మార్చాలి.

కార్మికుల హోదాకు అనుగుణంగా పనులు, వేతనం యివ్వాలనీ, 15 అంశాల కోర్కెల పత్రాన్ని మేనేజిమెంటుకు అందజేయాలని నిర్ణయించారు.

ప్రధానిపై చర్య తీసికుంటే తీవ్ర పరిణామాలు

సిండికేట్‌కు శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరిక

మద్రాసు, నవంబరు 10

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపై సిండికేటు ఏమైనా తొందరపడి చర్యతీసుకుంటే అది వినాశనానికి దారితీయగలదని తమిళనాడు మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ హెచ్చరించారు.

పత్రికా విలేకర్లతో శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, సిండికేట్ చేసే ఏ నిర్ణయాలైనా పార్టీ కట్టుబడి వుండవన్నారు.

కాంగ్రెస్ సంస్థలో అన్ని స్థాయిలలో ముందుగా ఎన్నికలు జరగవలసి శ్రీ నిజలింగప్ప అంగీకరిస్తే, రిక్విజిషన్ సమావేశం జరిపే అవసరమే వుండదన్నారు.

ప్రస్తుతం సంక్షోభాన్ని పరిష్కరించాలంటే ఎన్నికల విషయంపై ఒక అభిప్రాయానికి రావడమే మార్గమన్నారు.

కాంగ్రెసులోని ప్రస్తుత సంక్షోభం రోడ్డు ద్వారా పరిష్కార మవుతుందా? అని ప్రశ్నించగా, ఇది కోర్టులో తేలవలసిన విషయం కాదన్నారు. దీనికి ఒక రాజకీయ పరిష్కారం అవసర మన్నారు.

ఈ నెల 11 వ తేదీన జరిగే వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రధానికి తొలగించేచర్య ఏమైనా తీసుకొనబడుతుందా? అని ప్రశ్నించగా అటువంటిచర్య తీసుకొనడం జరిగితే అది వినాశనానికే దారితీయగలదని హెచ్చరించారు.

గత శుక్రవారం నాడు శ్రీ నిజలింగప్ప ప్రధానిని కల్సుకొనకముందు ఆయన డిప్యూటీ ప్రధాన మంత్రి పదవి ఇస్తామని చెప్పడం జరిగిందని కొన్ని పత్రికలలో వచ్చినవార్తలను తాను ప్రాముఖ్యత ఇవ్వనని, దీనిని తాను నమ్మదలచలేదని అన్నారు. ప్రధాని, శ్రీనిజలింగప్పకు, దినేష్‌సింగ్ ద్వారా కబురు పెట్టారని కొన్ని వార్తా పత్రికలలో ప్రకటించబడిందన్నారు.

కాంగ్రెసులో వున్న ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించడానికి, ఎ. ఐ. సి. సి. స్థాయిలో సమావేశం జరపడం మినహా వేరే మార్గం లేదని. ఎ. ఐ. సి. సి. సమావేశమే ఒక నిర్ణయం చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

కాంగ్రెసుపార్టీలో ఉన్నతస్థాయిలో నాయకత్వం దీనిపోయి ఒక నిర్ణయానికి రాలేని పరిస్థితిలో ఎ. ఐ. సి. సి. గాని, విస్తృత సమావేశంగాని తమ కర్తవ్యం చేయవలసి వుంటుందన్నారు.

కాంగ్రెసు రెండు వర్గాలుగా విడిపోయినదని ఎవరికి వారు అదే నాయకులని చెప్పుకుంటున్నారని. ఎవరికి మెజారిటీవుంటే వారే పార్టీ నాయకులవుతారని అన్నారు. కాని దీనికి సిండికేటు అర్హతలేదని చెప్పలేదని. పార్టీ సమావేశాలు జరగనంత వరకు దాని విశ్వసనీయతను కల్గివుండి వుండవలసిన సిండికేటు ఏ పక్షం తరఫున అయినా మాట్లాడుతున్నారని అన్నారు.

పార్టీలో అన్నిస్థాయిలలో ఎన్నికలు జరిగితే, ప్రస్తుత ప్రతిష్టంభనను నివారించవచ్చునన్నారు.

మొత్తం సమస్యను ఎ. ఐ. సి. సి. ముందుంచితే వర్కింగ్ కమిటీలోకి తిరిగి తమను చేర్చుకోమని అనుగాని. శ్రీ వకృద్దీన్ అలీఅహమ్మద్‌గాని ఒత్తిడి చేయనని. ఒక ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధాన మిచ్చారు.

తమిళనాడు, పుదుచ్చేరి నుంచి రిక్విజిషన్‌పై సంతకాలు చేసిన 18మంది సభ్యులు ప్రధాని ఏర్పాటు చేసే ఎ.ఐ.సి.సి సమావేశానికి హాజరవుతారన్నారు.

ఇంతవరకు రిక్విజిషన్‌లోవున్న పేర్లమీద బూటకం పేర్లు కావన్నారు.

నవంబర్ 12 వ తేదీన తాను ఢిల్లీ వెళుతున్నానన్నారు.

శ్రీ భక్తవత్సలం

రాష్ట్రంలో ఆహార సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెసు ఘోరంగా పరాజయం పొందడం వల్లను 67 ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెసు ఓడిపోవడానికి కారణం అన్న ఆరోపణను తమిళనాడు మాజీముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఖండిస్తూకాంగ్రెసులో వున్న లోపాలే కాంగ్రెసు పరాజయానికి ఎక్కువ కారణం అన్నారు.

శ్రీ దినేష్ సింగ్ ఖండన

న్యూఢిల్లీ, నవంబర్ 9

విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న ఒక ప్రకటన చేస్తూ, తనంతట తానుగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కల్సుకున్న వార్తను ఖండించారు.

శ్రీ నిజలింగప్ప తనను కల్సుకోగోరుతున్నారని తనకు ఒక సందేశం అందిందని. ఎందుకైనా మంచిదన్న ఉద్దేశంతో తాను తిరిగి విషయాన్ని కనుక్కోగా, శ్రీ నిజలింగప్ప తనను కలుసుకోగోరుతున్నారని తెలిసి అయిందని తాను కొంతమంది మిత్రులతో సంప్రదించి, ఈనెల ఆరవ తేదీ రాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు కల్సుకొన్నానని శ్రీ దినేష్ సింగ్ తన ప్రకటనలో వివరించారు.

ఇది ఇలా వుండగా, శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ శ్రీ దినేష్ సింగ్ తనంతట తాను వచ్చి నన్ను కల్సుకున్నారని అన్నారు.

ఏ విషయంమీద తాను 2 గంటలపాటు చర్చించారో వెల్లడించడానికి శ్రీ నిజలింగప్ప, దినేష్‌సింగ్‌లు తిరస్కరించారు.

శ్రీ నిజలింగప్ప ప్రధానితో చర్చలు జరపడానికిముందు శ్రీ నిజలింగప్పకు ఉపప్రధాని పదవి ఇస్తామని చెప్పడం జరిగిందని, ఈ విషయంపై శ్రీ దినేష్‌సింగ్, శ్రీ నిజలింగప్పతోను, ఆయనఅల్లుడుతోను చర్చలు జరిపారని ఢిల్లీనుంచి వెలువడే పత్రికలో వార్త వచ్చటంతో రాజకీయ వర్గాలలో పెద్ద దుమారం రేగింది.

తాను అటువంటిఆశలు శ్రీ నిజలింగప్పకుగాని, ఆయన అల్లుడికిగాని కల్పించలేదని శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు.

ఉప ప్రధాని పదవి విషయమై తనకు శ్రీ రాజేశ్వరన్, శ్రీ వీరేంద్రపాటిల్ తెలియజేశారని, శ్రీ దినేష్‌సింగ్ స్వయంగా తనకు ఈ విషయాన్ని తెలియ జెప్పడమాట నిజమేనని, కాని శ్రీవీరేంద్రపాటిల్ తనకు ఈ విషయాన్ని ముందే తెలియజేసివుంటే తాను అసలు శ్రీ దినేష్‌సింగ్‌ను కల్సుకొనక పోయేవాడినని శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

"దీనివల్ల వాస్తు ఎంతకు దిగజారిపోయారో తెలుస్తోంది నాకు చాలా ఆగ్రహంగా వుంది" అన్నారు.

ఐక్యసంఘటన పార్టీల మధ్య విభేదాల తొలగింపు

ఆర్. యస్. పి. సూచన

కలకత్తా, నవంబరు 9

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన లోని స్వామ్యపార్టీల మధ్యగల విభేదాలన్నిటిని తొలగించడానికి విస్తృతస్థాయిలో ప్రాధాన్యత ప్రాతిపదికపై 32 అంశాల కార్యక్రమాన్ని అమలుపరచాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నేడు సూచించింది.

బాధ్యతా నిర్వహణలో ఐక్య సంఘటన విఫలం చెందినట్లయితే, ప్రజలు ఐక్య సంఘటనపై వుంచిన విశ్వాసాన్ని వమ్ము చేసినట్లు కాగలదని ఆర్. యస్. పి. అభిప్రాయపడింది.

ఆర్. యస్. పి రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ మథన్‌పాల్ నిన్న యిక్కడ పై మేరకు ఒక ప్రకటన చేస్తూ ఐక్య సంఘటన పార్టీల మధ్య సహకారం లోపించటంవల్ల కనీస కార్యక్రమాన్ని అమలు పరచలేక పోయిందన్నారు.

న్యూఢిల్లీలో నవంబరు 11 నుండి 15 వరకు జరగనున్న ఆర్. యస్. పి. కేంద్రకమిటీ సమావేశంలో పార్లమెంటేరియన్ శ్రీ పి. ఆర్. యస్. పి. మంత్రి శ్రీ యస్. కర్తా పాల్గొంటారని మరికొంతమంది ఇక్కడ నుండి వెళుతున్నారు.

కాంగ్రెస్‌లో అంతః కలహాలు బయటపడిన తరువాత కేరళలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులపై కేంద్ర కమిటీ పరిశీలిస్తుంది. బెంగాల్లో ఐక్యసంఘటన ప్రభుత్వం పని చేస్తున్న తీరును కూడా కమిటీ సమీక్షిస్తుంది.

తీవ్రమైన బెణుకునొప్పి నిమిషాలలో పోయింది!



అమృతాంజనం

ప్రభావంవల్లనే! బెణుకులు, జలుబులు, తలనొప్పి కండరాలనొప్పి—వీటినివున్న చల్లగా తగ్గించుకోండి. దారగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా జంటింటి పేరుమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అరాచేసే పెద్ద సీసాలోనూ, చిన్న డబ్బాలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 రకాలదాలు కలిసినది. నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

AM-5338.

అమృతాంజన్ లిమిటెడ్,

మదరాసు - బొంబాయి - కలకత్తా

న్యూ ఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు.

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

సైనికదాడి నక్కుతో ఆనందంగా స్నానం చేయండి! మీరు ఉల్లాసంగాను, సంతోషంగాను మరియు ఆరోగ్యంగాను, హాయిగాను వుంటారు. మీరు ఎలిగే అత్యంత ఉత్సాహం వల్ల లైఫ్‌బాయ్‌లో ఉత్పన్నమైన నక్కులో ఉండవలసిన అన్ని సుగుణములే నాకు ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు...

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగివేస్తుంది.

లింటాస్-L 59-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

విశాలాంధ్ర ప్రచురణ సంస్థ తరఫున పబ్లిషర్ అండ్ ప్రింటర్ టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరి రాఘవ. మద్రాసు - సంతోష్ అడ్వర్టైజర్స్. విజయవాడ